## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمْرِهٖ وَاَمْرِهٖ


بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ   نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ   وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపుటి 4

సంచిక 10

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

07 మార్చి 2019, 29 జమాది ఉస్సాని 1440, హి.ఖ, 07 అమాన్ 1398, హి.శ.


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

قُلْ اَطِيْعُوا اللّٰهَ وَالرَّسُوْلَ ۚ
فَاِنْ تَوَلَّوْا فَاِنَّ اللّٰهَ
لَا يُحِبُّ الْكٰفِرِيْنَ ○

నీవు ఇట్లనుము. " అల్లాహ్‌కు అతని ప్రవక్తకు విధేయులై వుండుడు. వారు కాదన్నచో అవిశ్వాసులను నిశ్చయముగా అల్లాహ్ ప్రేమించడు."
(ఆలే ఇమ్రాన్: 33)

**పవిత్ర ఖుర్ఆన్ బోధనల ద్వారా తెలుయనదేమనగా మానవుని కొరకు రెండు స్వర్గములు గలవు. అల్లాహ్‌ను ప్రేమించు వ్యక్తి దహించు జీవితంలోనే ఉండగలడా?. ఈ ప్రపంచములోనే ఒక నాయకుని మిత్రుడు కేవలం అతనితో గల అనుబంధం వలన స్వర్గమయమైన జీవితమును అనుభవిస్తున్నప్పుడు అల్లాహ్ మిత్రునికి స్వర్గ ద్వారములు ఎందుకు తెరుచుకోబడవు?.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

### నిష్టాపరుని సన్నిధికి వచ్చు వారు కూడ కాపాడబడుదురు:-

ప్రజలు అనేక సమస్యలలో చిక్కుకుంటారు. కాని నిష్టాపరులు కాపాడబడుతారు. వారే గాకుండా వారి సన్నిధికి వచ్చు వారు కూడ కాపాడబడుతారు. సమస్యలకు అవదులు లేవు. మానవుడు స్వయముగా ఊహాకందనంతగా సమస్యల వలయంలో చిక్కుకుపోయాడు. జబ్బులనే చూసినచో అవే వేల సమస్యలను సృష్టిస్తున్నాయి. కాని ఎవరైతే ధార్మికత అనబడు కోటలో ప్రవేశించెదరో వారు ఈ సమస్యలన్నింటి నుండి సురక్షితముగా ఉంటారు. ఎవరైతే ఈ ధార్మికత అనబడు కోట బయట ఉందురో వారు కౄర మృగాలు, రాంబదులు గల అడవిలో ఉన్నవారగుదురు.

### నిష్టాపరునికి ఈ లోకంలోనే శుభవార్తలు అందును:-

నిష్టాపరుని గూర్చి మరొక వాగ్దానం గలదు. **లహుముల్ బుష్రా ఫిల్ హయాతిద్దునియా వ ఫిల్ ఆఖిరతి** (యూనూస్ :65) అనగా నిష్టాపరులకు ఈ లోకంలోనే సత్యస్వప్నంల ద్వారా శుభవార్తలు అందుతాయి. కొన్ని సందర్భాలలో ఈ స్థాయిని మించి బాహ్యాముగా కూడ అంతర్‌దృష్టితో చూస్తుంటారు. దైవ సంభాషణల పరంపర కూడ కొనసాగుతుంది. అలాంటి వారు దేవదూతలను మానవరూపంలోనే చూస్తారు. ఈ విషయాన్ని గూర్చి తెల్పుచూ ఇలా తెలుపబడెను. **ఇన్నల్లజీన ఖాలూ రబ్బున్నల్లాహు సుమ్మస్త ఖాము తతనజ్జలు అలైహిముల్ మలాఇకతు** (హాం మీమ్ సజ్దా:31) అనగా ఎవరైతే మా సంరక్షకుడు అల్లాహ్ అని ప్రకటించి, సహనం పాటించెదరో అనగా కష్టాల సమయంలో ఇలాంటి వారే తాము నోటి ద్వారా చేసిన వాగ్దానాలను పూర్తి చేసి చూపుతారు.

### కష్టాలు కూడ అనివార్యము:-

ఈ సూక్తిలో తెలుపబడినట్లుగా కష్టాలు కూడ అనివార్యము. **అ హసిబన్నాసు అన్ యుత్‌రకూ అన్ యఖూలూ ఆమన్నా వహుం లా యుఫ్తనూన్** (అన్ కబూత్ :3) అల్లాహ్ తాలా ఈ విధముగా తెలుపెను. ఎవరైతే మా సంరక్షకుడు అల్లాహ్ అని ప్రకటించి, సహనమును పాటించుదురో వారిపై దేవదూతలు అవతరించెదరు. విశ్లేషకులు దేవదూతలు అవతరించు అంశంను ఒక కల్పనగా పేర్కొన్నారు, వారి అభిప్రాయము తప్పు. ఇక్కడ ఆ సూక్తి భావమేమనగా ఎవరైతే తమ మనస్సును నిష్కల్మషముగా ఉంచుకొందురో, అల్లాహ్‌ను దూరం చేయునట్టి మలినము, దుర్గంధమును తమ మనస్సులో నుండి తీసివేయుదురో వారిలో దైవవాణి అవతరించు పరంపరకు తగిన సానుకూలత ఏర్పడుతుంది. ఆ విధముగా దైవవాణిల పరంపర కొనసాగుతుంది.

మరల నిష్టాపరుని విశిష్టతను తెల్పుచూ మరొక చోట ఈ విధముగా పేర్కొనడం జరిగింది. **అలా ఇన్న అవ్‌లియా అల్లాహి లా ఖౌఫున్ అలైహిం వలా హుం యాజనూన్.** (యూనూస్ :63) అనగా అల్లాహ్ స్నేహితులకు ఎలాంటి బాధ ఉండదు. ఎవరినైతే అల్లాహ్ తన అభయంలోకి తీసుకొనునో వారికి ఎలాంటి కష్టాలు కలుగవు. ఒకవేళ అల్లాహ్ వారి స్నేహితుడైనచో వారిని ఎదురించు ఏ వ్యక్తి కూడ వారికి ఎలాంటి నష్టాన్ని చేకూర్చలేడు. మరల ఇట్లనెను. **వ అబ్‌షిరూ బిల్ జన్నతిల్లతి కున్‌తుం తుఆదూన్** (హాం మీమ్ సజ్దా: 31) అనగా మీ కొరకు వాగ్దానం చేయబడిన స్వర్గం పట్ల మీరు సంతోషంను వ్యక్తం చేయండి.

పవిత్ర ఖుర్ఆన్ బోధనల ద్వారా తెలుయనదేమనగా మానవుని కొరకు రెండు స్వర్గములు గలవు. అల్లాహ్‌ను ప్రేమించు వ్యక్తి దహించు జీవితంలోనే ఉండగలడా?. ఈ ప్రపంచములోనే ఒక నాయకుని మిత్రుడు కేవలం అతనితో గల అనుబంధం వలన స్వర్గమయమైన జీవితమును అనుభవిస్తున్నప్పుడు అల్లాహ్ మిత్రునికి స్వర్గ ద్వారములు ఎందుకు తెరుచుకోబడవు?. ప్రపంచంలో సమస్యలు, కష్టాలు ఉన్నప్పటికి వారు ఏ విధమైన ఆనంధమును పొందుతారో అది ఎవరికి తెలియదు. సామాన్యులకు ఏదేని బాధ కల్గినప్పుడు ఒక అరగంట కష్టాన్ని అనుభవించడానికి కూడ చాలా ఇబ్బంది పడుతారు, కాని నిష్టాపరులు మాత్రం జీవితమంతయు కష్టమయమైన జీవితంను జీవిస్తుంటారు. ఒకవేళ వారికి ఒక కాలపు పరిపాలన అధికారాన్ని అప్పగించి వారిని వారి అసలైన బాధ్యత నుండి వైదొలగమని కోరినచో వారు ఏ విధముగాను సిద్దపడరు. కష్టాల పర్వతాలే వారిపై పడినప్పటికి వారు తమ సంకల్పములను విడనాడరు.

### సద్గుణాలే సంపూర్ణ ఆదర్శము:-

మన సంపూర్ణ మార్గదర్శకుడు ఈ రెండు విషయాలను చవిచూశారు. ఒక సమయంలో తాయిఫ్ నగర వాసులు రాళ్ళతో దాడి చేసిరి. ఒక పెద్ద మానవ సమూహం ఏకమై వారి(స)ని శారీరకముగా బాధించిరి. అయినప్పటికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పటిష్టతలో ఎలాంటి ప్రకంపణలు చోటు చేసుకోలేదు. వారిని కష్టాలు, దు:ఖాలు ఏ విధముగాను ప్రభావితం చేయడం లేదని గమనించిన వారి (స) జాతి ప్రజలు ఏకమై ఒకవేళ మా విగ్రహాలను దూషించడం విరమించుకున్నచో మిమ్ము(స) రాజును చేయుదుమని వాగ్దానం చేసిరి. అనగా తమ నాయకునిగా ఎన్నుకొనుటకు సిద్దపడిరి. అంతేగాకా విలాసవంతమైన జీవితంను జీవించుటకు అన్ని రకాల సౌకర్యాలను కల్పించుటకు ముందుకు వచ్చిరి. చివరికి అతి సుందరమైన యువతితో వివాహం చేయుటకు కూడ సిద్దమైనారు. **(2వ పేజిలో చదువుము)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:-**

ఇస్లాం ధర్మము నిజమైన స్వభావమునకు దర్పణం. ఇది మానవ స్వభావిక ధర్మము. సమాజములో స్త్రీ, పురుషులిరువురి హక్కులను అంగీకరించెను. వాస్తవానికి ఇస్లాం ధర్మమునకు పూర్వము స్త్రీ అధమ స్వభావికురాలిగా భావించబడెను. ఆమె వ్యక్తిత్వాన్ని అన్ని విధాలుగా కాలరాసినారు. దీనితో పోల్చగా నేటి విప్లవాత్మక, అభివృద్ధి చెందిన యుగంలో స్త్రీ జాతి పట్ల దిగజారుడుతనంను ప్రదర్శిస్తున్నారు. స్త్రీ వాస్తవ స్వభావమునకు విరుద్ధమైన రీతిలో ఆమె స్వతంత్రతను బలపరచుచున్నారు. స్త్రీ స్వతంత్రత అనగా స్త్రీ ఏ కోణంలో కూడ పురుషుల కంటే తక్కువ కాదు అని, అన్ని రంగాలలో పురుషులను ఢీకొట్టునని, అన్ని కోణాలలో సమాన స్థాయిని కలిగియున్నదని భావించుట ఆచరణపరంగా సమంజసము కాదు. ఎందుకనగా సృష్టికర్త పురుషుడు స్త్రీ కంటే దృఢమైన, గట్టి శరీరము కలిగి యుండునట్లు గా మరియు స్త్రీ సున్నితమైన శరీరము, సున్నితమైన భావాలతో ఉండునట్లుగా స్త్రీ పురుషుల శరీరమును సృష్టించినాడు. కావున శారీరక సృష్టిలో గల ఈ తేడా వలన సహజంగానే ఇరువురి కార్యాచరణ కూడ భిన్నముగానే యుండును. ఇందుకే కర్మాగారములో, వ్యాపారములో, సైన్యములో ఇంకా ఇతర కష్టము, శ్రమతో కూడిన పనులలో మీకు పురుషులే కనిపింతురు. కాని కుటుంబ నిర్వాహాన, పిల్లల పోషణ, వారి బోధన, సంస్కరణలో మీకు స్త్రీలు కనిపింతురు. ఈ భిన్నమును అల్లాహ్ తఆలా وَمَا خَلَقَ الذَّكَرَ وَالْأُنْثَىٰ ۔ إِنَّ سَعْيَكُمْ لَشَتَّىٰ ۔ (అల్లైల్:4,5) అని పవిత్ర ఖుర్ఆన్‌లో తెల్పినాడు. అనగా అతడు పుట్టించిన ఆడ, మగ, మీ ప్రయత్నములు, కర్మలు నిశ్చయముగా వేరు వేరుగా యున్నవి. నిజమైన సృష్టికర్త స్త్రీ, పురుషుల సామర్థ్యములను బట్టి వారి కార్యాచరణను కేటాయించెను. అందుకు విరుద్ధముగా నడుచుట సహజ స్వభావమును అణగదొక్కుటయే అనబడును.

విశ్వాస స్త్రీతో ఇట్లనుము. "తమ దృష్టిని క్రిందికి పెట్టుము. తమ గుప్తాంగములను కాపాడుము. తన అలంకరణను స్వయముగా వ్యక్తమగునది తప్ప వ్యక్తపరచకుము. తమ మెడలలో పరకిణులు వేసుకొనుము. తన అలంకరణను తమ భర్తల కొరకు గాని, తమ తండ్రులకు గాని, తమ భర్తల తండ్రులు గాని, తమ కుమారులకు గాని, తమ సోదరులు గాని, తమ సోదరుల కుమారులు గాని, తమ సోదరీల కుమారులు గాని, తమ స్త్రీలు గాని, తన అధీనములోనున్న శారీరక అవసరము లేని సేవకులు గాని, స్త్రీల గుప్తాంగముల జ్ఞానము లేని బాలురు గాని, వీరికి తప్ప వ్యక్తపరచుము. వారు (స్త్రీలు) తమ అలంకరణలో నుండి దాచి పెట్టునది బహిర్గతమగునట్లు తమ పాదములు (భూమిపై) మోపరాదు. ఓ విశ్వాసులారా! మీరు విజయులగుటకు మీరందరికందరు అల్లాహ్ వైపు క్షమాపణ కోరుచు మోకరిల్లుము.

పవిత్ర ఖుర్ఆన్‌లోని అల్లాహ్ ఏడు వందల ఆజ్ఞలలో ముసుగు ధరించుట కూడ ఒక ముఖ్యమైన ఆజ్ఞయే. పవిత్ర ఖుర్ఆన్‌లోని ఈ పవిత్ర సూక్తులలో అల్లాహ్ తఆలా ఒక వైపు విశ్వాస పురుషులను చూపు క్రింద వుంచుకోవాలని ఆజ్ఞాపించినట్లే తమ చూపును క్రింద వుంచుకోవాలని, తమ గుప్తాంగములను రక్షించుకోవాలని స్త్రీలను కూడ ఆదేశించెను. స్వయముగా వ్యక్తమగు అందమును మాత్రమే వ్యక్తపరచు అనుమతి గలదు. ఉదా॥ ఎత్తు, శరీర దారుఢ్యము, బక్కతనము, చేతులు, కాళ్లు మొ॥. అనంతరం ముహ్‌రిమ్ (వివాహానికి అర్హులు కాని బంధువుల) వివరములు తెలుపబడెను. వారితో తెర చాటున యుండవలసిన అవసరం లేదు. ఇతరులందరితో తెర చాటున యుండుట తప్పనిసరి చేసెను. ఎందుకనగా స్త్రీ పురుషుల చూపులు కలిసినప్పుడే దుష్టత్వము ఏర్పడును. అందుకే స్త్రీ పురుషులు విచ్చలవిడిగా కలిసి తిరగకూడదని అల్లాహ్ తఆలా నివారించెను. ఇరువురి సమావేశములు విడి విడిగా యుండవలెను. తద్వారా సంపూర్ణ శాంతి, పవిత్ర సమాజము ఏర్పడవచ్చును.

పవిత్ర ఖుర్ఆన్ ఈ సూక్తుల విశ్లేషణలో సయ్యిద్నా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి.

"విశ్వాస స్త్రీలతో ఇట్లనుము. వారు కూడ తమ కనులను పర పురుషులను చూడకుండా యుండునట్లు చేసుకొనుము. తమ చెవులను కూడ పరాయులతో రక్షించుకొనుము. అనగా వారి అసభ్య మాటలను వినకుము. తమ శరీరమునకు ముసుగు ధరించుము. తమ అందమైన అవయవాలను పరాయులకు చూపకుము. తమ చున్నీలను ఛాతిని కప్పే విధముగా తమ తలలపై తీసుకొనుము. అనగా ఛాతి, చెవులు, తల, భుజాలన్ని చున్నీ ముసుగులో రావలెను. నాట్యమాడేవారి వలె తమ పాదములను భూమిపై కొట్టకుము. దుర్మార్గము నుండి రక్షించు ప్రణాళిక ఇది"

(ఇస్లామి ఉసూల్ కి ఫిలాసఫి-రూహాని ఖజాయిన్ సంపుటి 10 పుట 341,342)

వారు అలైహిస్సలాం మల ఇట్లనిరి."ఒకరు మరొకరిని చూడనప్పుడు సురక్షితముగా యుందురు. కనుక తమ చూపులను క్రింద వుంచుకొమ్మని స్త్రీ పురుషులను పవిత్ర ఖుర్ఆన్ ఆదేశించును. అసభ్యకర ఆలోచనను కలిగించు ఏకైక విషయము చూపే". (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 297).

(1వ పేజి తరువాత చదువుము)

అయినా కూడ వారు (స) తాయిఫ్ నగరపు కష్టాలు పట్టించుకోకుండా వాటిని ఎదుర్కొన్నట్లుగానే, ఇక్కడ కూడ వారు ఇవ్వజూపిన రాజరికంను లెక్కజేయకుండా రాళ్ళతో కొట్టించుకోవడానికే ప్రాధాన్యతనిచ్చిరి. కావున వారికి ఒక ప్రత్యేకమైన అనుభూతి లభించనిచో వారెందుకు విలాసవంతమైన జీవితాన్ని వీడి కష్టాలతో కూడిన జీవితంను జీవించెదరు.

ప్రవక్తృత్వపు కర్తవ్యమును వీడనాడినచో ఫలాన ప్రయోజనాలను కల్పించెదమనే వాగ్దానాలు చేయునట్టి ఇలాంటి అవకాశం కేవలం మన పరిశుద్ధ సందేశహరునికి కాకుండ మరేవరికి లభించలేదు. ఏసుక్రీస్తుకు కూడ ఇలాంటి అవకాశం లభించలేదు. ప్రపంచ చరిత్రలో కేవలం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో మాత్రమే ఇలా వ్యవహరించడం జరిగింది. అనగా మీ బాధ్యతలను వీడినచో మిమ్ములను రాజుగా స్వీకరించెదము. ఈ అరుదైన ఖ్యాతి కేవలం మన ప్రవక్తకే పరిమితమైనది. ఈ విధముగా మన మార్గదర్శకులు రెండు సమయాలను అనగా కష్టాల సమయంను, విజయోత్సవ కాలంను పొందిరి. తద్వారా ఈ రెండు సమయాలలో వారు (స) పరిపూర్ణమైన సద్గుణాలను ప్రదర్శించిరి.

నిష్టాపరులు రెండు రకాల అభిరుచులను అస్వాదించాలని అల్లాహ్ తఅలా ఆకాంక్షించెను. అనగా కొన్ని సందర్భాలలో ప్రాపంచిక వైభోగాలు, సుఖ: శాంతులు. ఇవి కూడ ధర్మబద్ధముగానే. మరి కొన్ని సందర్భాలలో కష్టాలు బాధలు. ఫలితముగా వారి సద్గుణాలు పరిపూర్ణ స్థాయిలో ప్రదర్శించబడును. కొన్ని సుగుణాలు అధికారం ఉన్నప్పుడు మరికొన్ని సుగుణాలు కష్టాలలో ఉన్నప్పుడు మాత్రమే ప్రదర్శితమవుతుంటాయి. మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను ఈ రెండు అవకాశాలు లభించాయి. కావున మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సుగుణాలను మనం ఏ స్థాయిలో ప్రపంచం ముందుకు తీసుకరాగలమో మరే ఇతర జాతివారు వారి ప్రవక్త సుగుణాలను ఆ స్థాయిలో ప్రపంచం ముందుకు తీసుకరాలేక పోవుదురు. ఏసుక్రీస్తు కేవలం సహనంను మాత్రమే చూపిరి. వారు కొట్టబడినారు. కాని వారికి అధికారం లభించినట్లు నిరూపించలేకపోయారు. ఆ ప్రవక్త నిశ్చయముగా సత్యులే అయినను వారి సద్గుణాలన్ని నిరూపించ బడలేదు. వారి ప్రస్తావన పవిత్ర ఖుర్ఆన్‌లో వచ్చినందున వారిని ప్రవక్తగా స్వీకరించెదము. అంతేగాని వారోక ధైర్యవంతులైన, శక్తి సామార్థ్యములు గల ప్రవక్త అనే విషయం ఇంజీల్ ద్వారా ఎక్కడ నిరూపించబడినది. అదే విధముగా ఒకవేళ మన సంపూర్ణ మార్గదర్శకుడు ఆ 13 సంవత్సరాల కష్ట జీవితంలోనే పరమపదించినచో వారిలో ఉన్నటువంటి ఎన్నో సద్గుణాలు ఏసుక్రీస్తు వలే నిరూపించబడేవి కావు. కాని విజయోత్సవ కాలం వచ్చినప్పుడు వారి(స) ముందు దోషులను ప్రవేశపెట్టినప్పుడు వారి (స) కరుణా, క్షమగుణాలు పూర్తిస్థాయిలో బహిర్గతమయ్యాయి. అనగా వారి (స) ఏ కార్యము కూడ బలవంతముగా , అధికార దుర్వినియోగం చేస్తూ చేపట్టలేదని, ప్రతి కార్యము దాని సహజ విధానంలోనే చేపట్టడం జరిగిందని దీని ద్వారా కూడ నిరూపిత మవుతుంది. అదే విధముగా వారి ఇతర అనేక సుగుణాలు కూడ నిరూపించ బడినాయి. కావున అల్లాహ్ తాలా తెల్పినట్లు **నహనూ అవ్‌లియాహుకుం ఫిల్ హయాతిద్దునియా వఫిల్ ఆఖిరతి** (హాం మీమ్ సజ్దా : 32) అనగా మేము ఇహలోకంలో మరియు పరలోకంలో నిష్టాపరులకు మిత్రులుగానే ఉంటాము. కావున ఈ ప్రపంచంలో దేవదూతలు అవతరిస్తారనే విషయాన్ని తిరస్కరించు అవివేకుల అభిప్రాయాన్ని కూడ ఈ సూక్తి ఖండిస్తుంది. ఒకవేళ దేవదూతల అవతరణ భ్రాంతియే అయినచో మరి అల్లాహ్ తాలా ఈ లోకంలో ఎలా నిష్టాపరులకు మిత్రుడగును?.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 10-12).

# జుమా ప్రసంగము

నేడు నేను హజ్రత్ అబూ హుజైఫా బిన్ ఉత్బ నామము గల అనుచరుని గురించి ప్రస్తావింతును. కాని వీరిని అబూ హుజైఫా అని పిలిచేవారు. వీరికి హుషైమ్, హాషిం, ఖైస్, హిసల్, ఇసల్ మిక్సమ్ అనే పేర్లు కూడ గలవు. వీరి తల్లిగారి పేరు ఉమ్మే సఫ్వాన్. వీరి తల్లి గారి పూర్తి పేరు ఫాతిమ బిన్తె సఫ్వాన్. వారు చాలా పొడుగైన వారు, అందమైన ముఖమును కల్గి యుండిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దారే అర్ఖమ్‌నకు మారక ముందే వీరు ఇస్లాంను స్వీకరించిరి.

" అబూ హుజైఫా బిన్ ఉత్బ బనూ ఉమయ్యహ్ వర్గమునకు చెందినవారు. ఉత్బ బిన్ రబీఅ అను నామము గల వీరి తండ్రి ఖురైష్ నాయకులలో ఒకరు. హజ్రత్ అబూబకర్ (రజి) ఖిలాఫత్ కాలములో ముసల్మా ఖజ్జాబ్‌తో చేసినటు వంటి యమామ యుద్ధములో అబూ హుజైఫా వీరమరణం పొందిరి."

మొత్తానికి ముసల్మానులందరు ఒక్కసారిగా సజ్దా చేశారు. ఫలితముగా దాని ప్రభావం ఖురైష్ నాయకులపై పడడం వలన వారు కూడ ఊహించని విధముగా సజ్దా చేశారు. కాని ఇలాంటి ప్రభావం కేవలం తాత్కాలికముగా మాత్రమే ఉంటుంది. ఆ తరువాత మానవుడు త్వరగా అతని పూర్వపు స్థితివైపు మరలివచ్చును. ఆ క్రమములోనే అవిశ్వాసులు కూడ తిరిగివారి యధా స్థితికి చేరుకున్నారు. ఇది వారి పరిస్థితి. మొత్తానికి ఈ సంఘటన ఆమోదితమైన హదీసుల ద్వారా కూడ నిరూపితమైనది. బుఖారిలో కూడ ఇలానే పేర్కొనబడింది.

కావున ఒకవేళ ఎబిసీనియా వలస వెళ్ళిన వారు తిరిగి వచ్చిన ఘటన వాస్తవమే అయినచో అందుకు గల కారణం ఈ ఘటన తరువాత ఖురైష్‌లు ముసల్మానులు మన చేతులో నుండి ఎలా తప్పించుకుంటారు, వారు ఎలాం ఎబిసీనియాకు ఎందుకు వలస వెళ్ళారు అనే వారి ఆవేశం, ఆత్రుతయే ముసల్మానులను ఎబిసీనియా నుండి తిరిగి తీసుకరావడం కొరకు వారు ఉద్దేశపూర్వకముగానే తమ ఊహకందకుండా సంభవించిన ఈ ఘటనను ఆధారము చేసుకొని మక్కా ఖురైష్‌లందరు ముసల్మానులైనారు, ముసల్మానులకు మక్కాలో శాంతియుత వాతవరణం నెలకొన్నదని ఒక తప్పుడు ప్రచారంను సృష్టించారు.

ఓ దైవ సందేశహరుడా!, దేవుని ప్రమాణం. నాకు అల్లాహ్ మరియు అతని ప్రవక్త విషయంలో ఎలాంటి సందేహం లేదు. కాని నా తండ్రి నిజాయితి పరుడు, ధైర్యవంతుడు, సలహానిచ్చువాడు. అతడు అర్థం చేసుకున్న విషయాన్ని సత్యమని భావించేవాడు. కాని అందులో ఎలాంటి దురుద్దేశం లేదు. కావున అతడు మరణించుటకు ముందు ఇస్లాంను స్వీకరించు భాగ్యమును కల్పించమని నేను అల్లాహ్‌ను వేడుకునేవాడిని. కాని అలా సాధ్యము కాదని నేను తెలుసుకున్న తరువాత ఇక అవకాశం లేదని భావించాను. చివరికి అతని స్థితి అతని కర్మల ప్రకారం జరిగింది. ఈ విషయమే నన్ను బాధిస్తుంది. అప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హుజైఫా క్షేమము కొరకు దుఆ చేసిరి.

ఇప్పుడు నేను మన జమాఅత్‌కు సుదీర్ఘ కాలముగా సేవలందించిన పెద్దలు ప్రొఫెసర్ సవూద్ అహ్మద్ ఖాన్ దిల్లి గారిని గూర్చి ప్రస్తావించెదను. వీరు కొన్ని రోజుల క్రితం జనవరి 21న దైవ నిమిత్తం ప్రకారం పరమపదించిరి. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 01 ఫిబ్రవరి 2019 ( 01 తబ్‌లీఘ్ 1398 హి.ష) తేదీన బైతుల్ ఫుతుహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ- بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

నేడు నేను హజ్రత్ అబూ హుజైఫా బిన్ ఉత్బ నామము గల అనుచరుని గురించి ప్రస్తావింతును. కాని వీరిని అబూ హుజైఫా అని పిలిచేవారు. వీరికి హుషైమ్, హాషిం, ఖైస్, హిసల్, ఇసల్ మిక్సమ్ అనే పేర్లు కూడ గలవు. వీరి తల్లిగారి పేరు ఉమ్మే సఫ్వాన్. వీరి తల్లి గారి పూర్తి పేరు ఫాతిమ బిన్తె సఫ్వాన్. వారు చాలా పొడుగైన వారు, అందమైన ముఖమును కల్గి యుండిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దారే అర్ఖమ్‌నకు మారక ముందే వీరు ఇస్లాంను స్వీకరించిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 61-62, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహెరూత్ 1990) ( ముస్తద్రిక్ అలా సహీహైన్, సంపుటి 3, పుట 248, హదీస్ 4993, మఅరుఫత్ అస్సహాబ (రజి) , ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహెరూత్ 2002) (ఇమ్తుఅల్ అస్మాఅ సంపుటి 14, పుట 335, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహెరూత్ 1999) ఆరంభములోనే విశ్వసించిన వారిలో వీరొకరు. ఈ విషయమును ప్రస్తావించుచు హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారిట్లు వ్రాసిరి.

" అబూ హుజైఫా బిన్ ఉత్బ బనూ ఉమయ్యహ్ వర్గమునకు చెందినవారు. ఉత్బ బిన్ రబీఅ అను నామము గల వీరి తండ్రి ఖురైష్ నాయకులలో ఒకరు. హజ్రత్ అబూబకర్ (రజి) ఖిలాఫత్ కాలములో ముసల్మా ఖజ్జాబ్‌తో చేసినటు వంటి యమామ యుద్ధములో అబూ హుజైఫా వీరమరణం పొందిరి."

(సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 124, రచయిత, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి))

హజ్రత్ అబూ హుజైఫా ఎబిసీనియా వైపు రెండు సార్లు ప్రస్థానము చేసిరి. వారి సతీమణి హజ్రత్ సహ్లా బిన్తె సుహైల్ కూడ వారితో పాటు ప్రస్థానము చేసిరి.

(అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 62, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహెరూత్ 1990)

ముసల్మానులు ఎబిసీనియా వైపు ఎందుకు? ఏ విధముగా ప్రస్థానము చేసినారు? అనే అంశంను గూర్చి గతంలో కొందరు అనుచరుల ప్రస్థానంలో వివరించడం జరిగింది. అయినా కూడ ఇక్కడ నేను సంక్షిప్తముగా మరల వివరింతును. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి) అనేక చారిత్రక పుస్తకాలను, హదీసలను అధ్యాయణం చేసిన తరువాత సేకరించిన వాస్తవాలను సంక్షిప్తరూపంలో లేదా వాటిలో నుండి కొన్ని విషయాలను నేను మీ ముందు ప్రస్తావించెదను. వారిట్లు వ్రాసినారు. ముస్లిముల బాధలు అధికమై, ఖురైష్‌లు హింసాత్మక చర్యలలో హద్దులు

దాటినప్పుడు ఎబిసీనియా వైపు వలస పోవలెనని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముస్లింలకు సూచించిరి. ఎబిసీనియా చక్రవర్తి నిజాయితీపరుడు, సామరస్యుడైనందున అతని ప్రభుత్వంలో ఎవరు దౌర్జన్యమునకు గురి కారని కూడ వారు (స) తెల్పిరి. ఆ కాలంలో ఎబిసీనియా ఒక సమర్థవంతమైన క్రైస్తవ రాజ్యంగా పేరు గాంచినది. ఆ రాజ్య చక్రవర్తి నజాషి అనే బిరుధుతో పిలువబడేవాడు. ఎబిసీనియాతో అరబ్ వాసులకు వ్యాపార సంబంధాలు ఉండేవి. ముస్లింలు వలస వెళ్ళిన సమయంలో ఆ రాజ్యంలో అస్‌హమా అనే చక్రవర్తి పరిపాలన చేయుచుండెను. వారొక న్యాయబద్ధులు, దూరదృష్టిగలవారు, దృఢమైన చక్రవర్తి. మొత్తానికి ముసల్మానుల బాధలు అధికమైనప్పుడు స్థోమత గల వారందరు ఎబిసీనియా వైపు వలస వెళ్ళగలరని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముస్లింలకు అనుతినిచ్చిరి. కావున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశానుసారం నబ్వీ 5వ సం॥ రజబ్ మాసంలో 11 మంది పురుషులు 4 గురు మహిళలు ఎబిసీనియా వైపు వలస వెళ్ళిరి. వారిలో ఈ క్రింది ప్రముఖులు గలరు. హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (రజి), మరియు వారి సతీమణి రుకయ్యా బిన్త్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (రజి), జుబైర్ ఇబ్నుల్ అవామ్ (రజి), అబూ హుజైఫా బిన్ ఉత్బ(రజి), నేను ప్రస్తావించుచున్న హజ్రత్ అబూ హుజైఫా కూడ వీరే, వీరు కూడ మొదటి వలస బృందంలోనే పాల్గొనిరి. ఉస్మాన్ బిన్ మజ్‌వూన్(రజి), ముస్అబ్ బిన్ ఉమైర్ (రజి), అబూ సల్మా బిన్ అబ్దుల్ అసద్, మరియు వారి సతీమణి ఉమ్మే సల్మా.

హజ్రత్ మియాం బషీర్ అహ్మద్ (రజి) గారు మరల ఇలా వ్రాసిరి. విచిత్రమైన విషయమేమనగా, మొదటిసారి వలస వెళ్ళినవారిలో అధికులు ఖురైష్‌లకు చెందిన సంపన్న వర్గీయులే. పేదవారు చాలా తక్కువ సంఖ్యలో ఉన్నారు. దీని ద్వారా మనకు రెండు విషయాలు తెలుస్తున్నాయి. మొదటి విషయమేమనగా సంపన్న , సామర్థ్యం గల వారు కూడ ఖురైష్‌ల దౌర్జన్యాల నుండి దూరముగా లేకుండిరి. రెండవ విషయమేమనగా పేదవారు, బలహీనులు అనగా బానిసలు, ఎంత దీన స్థాయిలో ఉండేవారనగా వారికి చివరికి వలస వెళ్ళుటకు కూడ స్థోమత లేకుండెను. మొత్తానికి ఈ వలస దారులు దక్షిణము వైపున ప్రయాణించుచు ఆ కాలములో అరబ్ ఓడ రేవుగా పేరు గాంచిన షయిబా ప్రాంతానికి చేరుకొనగా అల్లాహ్‌తాలా కృపానుసారము ఎబిసీనియాకు ప్రయాణించుటకు సిద్ధముగా ఉన్న ఒక ఓడ వీరికి కనిపించెను. కావున అందులో వారు ప్రయాణించిరి. ఎబిసీనియా చేరుకున్న తరువాత వీరికి ఎంతో శాంతియుత జీవనం లభించినది. అల్లాహ్ తాలా దయాను గ్రహములతో వీరికి ఖురైష్‌ల హింసల నుండి విముక్తి లభించినది. కాని కొందరు చరిత్ర కారులు వ్రాసినట్లుగా ఈ వలసదారులు ఎబిసీనియాకు చేరుకున్న అతి కొద్ది కాలములోనే ఖురైష్‌లందరు ఇస్లాంలో చేరినారు, కావున మక్కాలో పూర్తిగా శాంతి వాతవరణము ఏర్పడినదనే తప్పుడు సమాచారము వారికి అందినది. ఈ సమాచారము ఫలితముగా అధిక ముస్లింలు అనాలోచితంగా మక్కాకు తిరిగి విచ్చేసిరి.

ఈ వార్త ఎందుకు? ఏ విధముగా వ్యాపించింది?. ఇందుకు గల కారణాలేమిటి? అనే అంశంపై చర్చిస్తూ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) గారు అనేక చారిత్రక పుస్తకాల నుండి సేకరించిన వాస్తవాన్ని ఈ తప్పుడు వార్త వెనుక గల విషయాన్ని గూర్చి ఈ విధముగా వివరించారు. "వాస్తవానికి ఇదొక తప్పుడు వార్త, ఎబిసీనియా వలసవాదులను తిరిగి మక్కా రప్పించి వారిని ఇబ్బందులకు గురి చేయాలనే ఉద్దేశంతోనే ఖురైష్‌లు ఈ వార్తను వ్యాపింపజేసి ఉండవచ్చును అనడానికి కూడ ఇందుకు సరైన అధారం ఎక్కడ లభించదు. చాలా నిగూఢంగా పరిశీలించినచో ఈ కట్టుకథ, వలసవాదులు తిరిగి రావడం అనేది పూర్తిగా అసత్యమని తెలుస్తుంది. (మరల వారిలా వ్రాసిరి) ఒకవేళ ఈ వృత్తాంతమును సరిగా పరిశీలించినచో దీని వెనుక గల ఆంతర్యము వరకు ఏ విధముగానైతే కొన్ని హదీసులలో ప్రత్యేకించి బుఖారిలో పేర్కొనట్లుగా మనము చేరుకోగలము. ఆ వాస్తవమేమనగా ఒక సందర్భములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాన కఅబ ప్రాంగణంలో నజమ్ అధ్యాయపు సూక్తులను పఠించిరి. కొంత మంది ముసల్మానులు మరియు అవిశ్వాసులకు చెందిన పెద్ద పెద్ద నాయకులు కూడ ఆ సమయంలో ఆ ప్రంగణంలోనే కూర్చొని ఉన్నారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ అధ్యాయమును పూర్తిగా పఠించిన తరువాత సజ్దా చేసిరి. ఆ సమయంలో హుజూర్ (స)తో పాటు ముసల్మానులు మరియు అవిశ్వాసులుకూడ అందరు కలసి సజ్దా చేసిరి. అవిశ్వాసులు సజ్దా ఎందుకు చేశారనే విషయం మాత్రం హదీసులలో ప్రస్తావించబడలేదు. కాని ఆ హదీసులను క్షుణ్ణంగా పరిశీలించినచో తెలియునదేమనగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో మధుర మరియు ప్రభావితం చేయునట్టి స్వరంతో దైవ గ్రంథమును పారాయణం చేసిరి, పైగా ఆ సూక్తులలో ఎంతో స్పష్టముగా దేవుని ఏకత్వం, అతని శక్తి సామర్థ్యములు, అతని బలాబలములను గూర్చి ప్రస్తావించబడినవి. అతని ఉపకారములు కూడ గుర్తుచేయబడినాయి. అంతేగాకా ఒక ప్రభావ వంతమైన ధీటిలో, వాగ్దాటి గల సూక్తుల ఆధారముగా ఒకవేళ ఖురైష్‌లు తమ దుశ్చర్యలను వీడనిచో వారి కన్న ముందు గతించినటువంటి దేవుని ప్రవక్తలను సందేశహరులను దిక్కరించునట్టి జాతులకు పట్టిన గతియే మీకు పట్టునని ఖురైష్‌లను హెచ్చరించడం జరిగింది. ఆ తరువాత చివరి సూక్తిలో రండి! అల్లాహ్ ముందు మోకరిల్లుమని ఆదేశించడమైనది. కావున ఈ సూక్తులను పఠించిన తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ముసల్మానులందరు ఒక్కసారిగా సజ్దాలో పడిపోయారు. ఫలితము ఆ దైవవాణి మరియు ఆ అద్భుత దృశ్య ప్రభావం ఖురైష్‌లపై ఒక మంత్రముగా పనిచేసింది. వారిపై కూడ ఒక మంచి ప్రభావం, అద్భుత ప్రభావం పడింది. అందుకే వారు కూడ ఊహించని విధముగా ముసల్మానులతో కలసి సజ్దా చేశారు.

మొత్తానికి ముసల్మానులందరు ఒక్కసారిగా సజ్దా చేశారు. ఫలితముగా దాని ప్రభావం ఖురైష్ నాయకులపై పడడం వలన వారు కూడ ఊహించని విధముగా సజ్దా చేశారు. కాని ఇలాంటి ప్రభావం కేవలం తాత్కాలికముగా మాత్రమే ఉంటుంది. ఆ తరువాత మానవుడు త్వరగా అతని పూర్వపు స్థితివైపు మరలివచ్చును. ఆ క్రమములోనే అవిశ్వాసులు కూడ తిరిగివారి యధా స్థితికి చేరుకున్నారు. ఇది వారి పరిస్థితి. మొత్తానికి ఈ సంఘటన ఆమోదితమైన హదీసుల ద్వారా కూడ నిరూపితమైనది. బుఖారిలో కూడ ఇలానే పేర్కొనబడింది. కావున ఒకవేళ ఎబిసీనియా వలస వెళ్ళిన వారు తిరిగి వచ్చిన ఘటన వాస్తవమే అయినచో అందుకు గల కారణం ఈ ఘటన తరువాత ఖురైష్‌లు ముసల్మానులు మన చేతులో నుండి ఎలా తప్పించుకుంటారు, వారు ఎలాం ఎబిసీనియాకు ఎందుకు వలస వెళ్ళారు అనే వారి ఆవేశం, ఆత్రుతయే ముసల్మానులను ఎబిసీనియా నుండి తిరిగి తీసుకరావడం కొరకు వారు ఉద్దేశపూర్వకముగానే తమ ఊహకందకుండా సంభవించిన ఈ ఘటనను ఆధారము చేసుకొని మక్కా ఖురైష్‌లందరు ముసల్మానులైనారు, ముసల్మానులకు మక్కాలో శాంతియుత వాతవరణం నెలకొన్నదని ఒక తప్పుడు ప్రచారంను సృష్టించారు. ఈ దుష్ప్రచారం ఎబిసీనియాలో ఉన్నటువంటి ముసల్మానులకు చేరగానే దీనిని వారు వాస్తవమని భావించి సంతోషంతో నిండిపోయిరి. పైగా ఈ వార్తను వినడంతోనే వారు మంచి చెడులు ఆలోచించకుండా అనాలోచితంగా మక్కాకు తిరిగి వచ్చిరి. కాని వారు మక్కాకు సమీపంనకు చేరుకోగానే వారికి వాస్తవం తెలిసిపోయింది. అసలు విషయం బయటపడింది. ఫలితముగా వారిలో కొందరు చాటుమాటుగా మరి కొందరు ప్రభావశీలురైన ఖురైష్ నాయకుల అభయంతో మక్కాలోకి ప్రవేశించిరి.

మరి కొందరు తిరిగి ఎబిసీనియాకు వెళ్ళిపోయిరి. కావున ఒకవేళ ఖురైష్‌లందరు ఇస్లాంను స్వీకరించారనే వార్తలో వాస్తవం ఉన్నచో అది కేవలం నజమ్ అధ్యాయపు పరాయణం వలన చేసిన సజ్దాలో ఘటనలో తెల్పబడినంతగానే వాస్తవము గలదు. వాస్తవానికి అల్లాహ్‌యే సర్వమెరుగును.

ఒకవేళ ఎబిసీనియా వలస వాదులు తిరిగి వచ్చినచో వారిలో అనేకులు తిరిగి ఎబిసీనియాకే వెళ్ళిపోయారు. ఒకవైపు ఖురైష్‌లు రోజురోజుకు హింసాత్మాక చర్యలలో రెచ్చిపోవుచున్నందున, వారి దౌర్జ్యానలు పెరుగుచున్న తరుణంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశానుసారం ఇతర ముసల్మానులు కూడ వలస వెళ్ళుటకు రహస్యముగా సన్నహాలు చేసుకుంటూ, అవకాశము లభించగానే వలసలు వెళ్ళిపోసాగిరి. ఈ వలసల పరంపర ఏ స్థాయికి చేరినదనగా చివరికి ఎబిసీనియాకు వలస వెళ్ళినవారి సంఖ్య 101కి చేరుకున్నది. వారిలో 18 మంది మహిళలు కూడ గలరు. చివరికి మక్కాలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట కేవలం కొంత మంది ముసల్మానులు మాత్రమే మిగిలిపోయిరి. ఈ వలసలను కొందరు చరిత్రకారులు ఎబిసీనియా రెండవ ప్రస్థానముగా కూడ పేర్కొన్నారు.

(సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 146-149, రచయిత హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి))

ఒకటి మొదటి వలస. రెండవది తరువాత కాలంలో ముసల్మానులు వలస వెళ్ళిరి. ఆ తరువాత కాలంలో మదీనా వైపు ప్రస్థానం చేయుటకు అనుమతి లభించినప్పుడు అబూ హుజైఫా (రజి) మరియు వారి (రజి) స్వతంత్ర బానిస అయిన హజ్రత్ సాలిమ్ (రజి) ఇరువురు మదీనాకు ప్రస్థానము చేసిరి. మొదటి ప్రస్థానం వారు ఎబిసీనియా వైపు చేసిరి. కొంత కాలానికి వారు మరల మక్కా తిరిగి వచ్చిరి. ఆ తరువాత కాలంలో వారు మదీనాకు రెండవ ప్రస్థానం చేసిరి. ఆ సమయంలో వారివురు హజ్రత్ అబ్బాద్ బిన్ బిషర్ గృహములో బస చేసిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూ హుజైఫా మరియు హజ్రత్ అబ్బాద్ బిన్ బిషర్ మధ్య సోదరభావంను ఏర్పాటు చేసిరి. పరస్పరం సోదరత్వంను ఏర్పర్చిరి.

(అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 62, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990). హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జహష్ యుద్దములో కూడ హజ్రత్ అబూ హుజైఫా (రజి)పాల్గొన్నారు.

(సీరత్ ఇబ్నేహష్షామ్, పుట 286, బాబ్ అబ్దుల్లాహ్ బిన్ జహష్ (రజి) ప్రచురణ దార్ ఇబ్నే హజమ్ బెహ్‌రూత్ 2009).

సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జహష్ యుద్దంను గూర్చి వివరముగా పేర్కొనబడింది, ఆ వివరములను కూడ మీ ముందు ప్రస్తావించెదను. మక్కా నాయకులలో ఒకరైన కుర్జ్ బిన్ జాబిర్ ఫిహ్రి ఖురైష్‌ల ఒక సైనిక బృంద సహాయ సహకారములతో మదీనా పట్టణంనకు కేవలం మూడు మైళ్ళ దూరంలో ఉన్నటువంటి పశువుల కంచెపై అకస్మాత్తుగా అతి తెలివిని ప్రదర్శిస్తూ దాడి చేసి ముస్లిముల ఒంటెలను, పశువులను దొంగలించుకొని పారిపోయెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఈ విషయం తెలియగానే జైద్ బిన్ హారిస్‌ను మదీనాకు తమ ప్రతినిధిగా ప్రకటించి వలసవాదుల ఒక బృందమును తీసుకొని అతనిని వెంబడించుటకు బయలు దేరినారు. బదర్‌కు సమీపంలో ఉన్నటువంటి సఫ్వాన్ అనే ప్రాంతం వరకు అతనిని హుజూర్ (స) అనుచరులతో వెంబడించినను అతడు తప్పించుకొని పారిపోయెను. ఈ యుద్ధాన్ని ప్రథమ బదర్ యుద్దమని కూడ పిలుస్తారు. మరల ఈ విధముగా వ్రాసిరి. కుర్జ్ బిన్ జాబిర్ చేసిన ఈ దాడి సాధారణముగా గ్రామీణులు చేయునట్టి దొంగతనము వలే లేదు. అనగా ఒక గ్రామస్తుడు తన మూర్ఖత్వంతో దొంగతనం, కన్నం వేయడం వంటి పనులు చేస్తూ దాడి చేసినట్లుగా ఈ దాడి లేదు. అతడు నిశ్చయముగా ఖురైష్‌ల ప్రోత్సహంతోనే ముసల్మానులకు నష్టం చేకూర్చడం కొరకు ఈ దాడి చెసెను. ఒక విధముగా చెప్పదలచినచో అతడు కేవలం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు నష్టం చేకూర్చే సంకల్పంతో వచ్చినాడని అనడంలో కూడ ఎలాంటి సంశయం లేదు. కాని ముసల్మానులు జాగ్రతగా ఉన్నందున ఒంటెలను దొంగలించుకొని వెళ్ళిపోయెను. అంతేగాకా మదీనాపై అకస్మాత్తుగా దాడి చేసి ముసల్మానులను కూడ అంతమొందించాలనే విషయం కూడ మనకు ఈ ఘటన ద్వారా అర్ధమవుచున్నది.

కుర్జ్ బిన్ జాబిర్ ఆకస్మిక దాడి వలన ముస్లిములు సాధారణముగా చాలా భయాందోళనకు గురయ్యారు. మేము మదీనాపై దాడి చేసి ముసల్మానులను అంతం చేయుదుమని గతంలోనే ఖురైష్‌లు హెచ్చరించినందున ముసల్మానులు తీవ్ర ఆందోళనలకు గురికాసాగిరి. ఈ ప్రమాదకర సూచికలను గమణించి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖురైష్‌ల ఉద్దేశాలకు, కదలికలకు అతి సమీపంగా ఉంటూ వారి ఎత్తుగడలను, వారి ఉద్దేశాలను తెలుసుకోవాలని నిశ్చయించుకొనిరి. పైగా త్వరత్వరగా వారి ఎత్తుగడలను తెలుసుకోవడం కోసం, వారి ప్రణాళికలను ఎప్పటికప్పుడు తెలియపర్చడం కోసం మరియు మదీనాను అన్ని రకాల దాడుల నుండి కాపాడుకోవడం కోసం, ప్రజల భయాందోళనలను పారద్రోలడం కోసం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఏర్పాటు చేసిరి. ఈ క్రమంలోనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వలసవాదులలోని 8 మందితో కూడిన ఒక బృందాన్ని సిద్ధం చేసిరి. ఫలితముగా ఖురైష్‌ల రహస్య సంకల్పములను సులువుగా తెలుసుకొనుటకు ఆ బృంద సభ్యులుగా ఖురైష్‌లకు చెందిన వివిధ ప్రముఖ తెగలకు చెందినవారిని హుజూర్ (స) ఉద్దేశపూర్వకముగానే సభ్యులుగా చేర్చిరి. ఆ బృందానికి హుజూర్ (స) తమ అత్తమ్మ కుమారుడిని నాయకుడిగా నియమించిరి. ఆ బృందంలో అబూ హుజైఫా బిన్ ఉత్బ కూడ సభ్యులుగా ఉండిరి. ఈ బృంద లక్ష్యయాలను సాధారణ ముసల్మానులు గ్రహించకుండా ఉండడం కొరకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ బృందమును త్వరత్వరగా తన కర్తవ్య నిర్వాహనకు పంపిరి. ఈ క్రమంలో హుజూర్ (స) బృంద నాయకునికి కూడ ఏ లక్ష్యము కొరకు పంపుచున్నారనే విషయాన్ని స్వయముగా తెలుపకుండా ఈ లేఖలో మీరు చేపట్టవలసిన బాధ్యతలు పేర్కొనబడ్డాయని ఒక అతికించిన లేఖను వారికి అందించిరి. వారికి దిశను చూపుతూ మీరు మదీనా నుండి రెండు రోజుల ప్రయాణం చేసిన తరవాత ఈ లేఖను చదివి అందుకు అనుగుణముగా అనుసరించగలరని వారికి సూచించడం జరిగింది. కావున అబ్దుల్లాహ్ మరియు అతని అనుచరులు తమ ప్రియతమ నాయకుని ఆదేశానుసారం ప్రయాణం ప్రారంభించి రెండు రోజుల తరువాత ఒక ప్రాంతానికి చేరుకొని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సూచన మేరకు లేఖను విప్పి చదువగా అందులో మీరు మక్కా మరియు తాయిఫ్ మధ్యలో ఉన్నటువంటి నక్లా అనే లోయవైపు వెళ్ళి అక్కడి నుండి ఖురైష్‌ల స్థితిగతులను, కదలికలను ఎప్పటికప్పుడు గమణిస్తూ సంబంధిత సమాచారాన్ని వెను వెంటనే మాకు అందించము అనే పదాలు గలవు. మక్కాకు ఇంత సమీపంగా ఉంటూ మక్కా వారి కదలికలను తెలుసుకోవడం చాలా ప్రమాధకరం కావున హుజూర్ (స) లేఖ క్రింది భాగంలో ఈ కర్తవ్య నిర్వాహణ గూర్చి తెలుసుకున్న తరువాత మీ బృందంలో ఎవరికైన ఏదైన అభ్యంతరం ఏర్పడినచో, లేక మరే విధమైన భయం పట్టుకున్నచో లేక మరేదేని ఆటంకం కలుగుచున్నచో వారు మదీనాకు తిరిగి వచ్చుటకు పూర్తి అనుమతి గలదని వారికి అనుమతిని నిచ్చిరి. అబ్దుల్లాహ్ హుజూర్ (స) ఆదేశాన్ని తమ మిత్రులకు చదివి వినిపించగా అందరు ముక్తకంఠంతో

హర్షంను వ్యక్తం చేస్తూ ఈ కర్తవ్య నిర్వాహనకు సముఖతను తెల్పుచూ తమను తాము అర్పించుకొనిరి.

ఆ తరువాత ఈ బృందం ఆc హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం సూచన మేరకు నఖ్లా వైపు పయణమైనది. మర్గామధ్యలో సాద్ బిన్ అబి వఖ్ఖాస్, ఉత్బ బిన్ ఘజ్వాన్ ఒంటెలు తప్పిపోయినవి. కావున వారు వాటిని వెతుకుచున్న క్రమంలో తమ సహచరులతో విడిపోయిరి. ఎంత వెతికినా కూడ వారికి ఆ ఒంటెలు దొరకలేదు. పైగా ఇప్పుడు ఆ బృందం ఆరుగురు సభ్యులతో కూడిన బృందంగా ఏర్పడినది. ఆరుగురు మిగిలిపోవడం వలన ఆ ఆరుగురే తమ కర్తవ్య నిర్వాహణకు బయలుదేరిరి. ముసల్మానుల ఈ చిన్న బృందం నఖ్లా చేరుకొని మక్కాలో గల ఖురైష్‌ల పన్నాగం ఏమిటి?, మదీనాపై దాడికి వీరు సన్నాగాలు చేసుకుంటున్నారా? లేదా?, ప్రస్తుతం వారు ఎలాంటి ఎత్తుగడలు వేస్తున్నారు?, వంటి సమాచారమును సేకరించడం ప్రారంభించినది. ఈ బృంద సభ్యులలో కొందరు తమను ఎవరు గుర్తించకూడదని, పైగా ఆ మార్గములో ప్రయాణించు వారు, చూపరులు వారి స్థితిని చూసి వీరు మక్కా యాత్రకు వచ్చిన వారిని భావించుకొనుటకు వారి తలనీలాలు తీయించుకున్నారు. వీరు కూడ యాత్రకు వెళ్ళుచున్నారని భావించుకునేలా వారు తలనీలాలు తీయించుకున్నారు.

మరల వారిట్లనిరి. వీరు అక్కడికి చేరుకొని కొన్ని రోజులు గడవకముందే తాయిఫ్ నుండి మక్కాకు వెళ్ళునట్టి ఖురైష్‌ల ఒక చిన్న బృందం ఆ ప్రాంతానికి చేరుకుంది. అలా ఈ రెండు బృందాలు పరస్పరం ఎదురుపడ్డాయి. వీరు ముసల్మానులని వారు గుర్తుపట్టినారు. ఫలితముగా వారు ముసల్మానులతో యుద్ధం చేయాలని నిశ్చయించుకొన్నారు. ఇరుపక్షాల వారు ఎదురు ఎదురుగా నిలిచారు. ఇప్పుడు ఏమి చేయాలి అని ముసల్మానులు ఆలోచనలో పడ్డారు. వాస్తవానికి ఆc హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని రహస్యముగా వారి కదలికలను తెలుసుకోవడం కోసం పంపినారు. కాని ఇక్కడ ఖురైష్‌లతో యుద్ధం ప్రారంభమైనది. ఇరు వర్గాల వారు ఎదురెదురుగా ఉన్నారు. పైగా ఖురైష్‌ల బృందం ముసల్మానులను చూడడం వలన వారి రహస్య కర్తవ్య నిర్వాహనకు కూడ ఇకపై గోప్యత ఉండదని మరోవైపు ఆందోళన కల్గుచుండెను. మరో సమస్య ఏమిటనగా కొందరు ముసల్మానులు ఆ రోజును రజబ్ చివరిగా రోజుగా భావించుచుండిరి. అనగా నిషేధిత మాసాలలోని ఒక మాసపు చివరి రోజు. ఈ రోజులలో అరబ్ ప్రాచీన ఆచారము ప్రకారం ఈ రోజులలో యుద్ధం చేయడం నిషేధము. మరి కొందరు రజబ్ మాసం గడిచిపోయినది. షహబాన్ మాసం ప్రారంభమైనదని అభిప్రాయ పడుచుండిరి. కొన్ని కథనాల ప్రకారం ఈ బృందాన్ని జమాది ఉస్సాని చివరిలో పంపించడం జరిగింది. కావున జమాది మాసపు రోజునా?, లేకా రజబ్ మాసపు రోజునా? అని సంశయంలో పడ్డారు. మరోవైపు నఖ్లా ప్రాంతము కూడ నిషేధిత ప్రాంత సరిహద్దులలోనే గలదు. ఒకవేళ ఈ రోజు తీర్మాణం కానిచో రేపటి రోజు ఈ బృందం నిషేధిత ప్రదేశములోకి ప్రవేశించును. ఫలితముగా నిషేధమును తప్పకుండా పాటించవలసి యుండును.

మొత్తానికి ఈ ఆరుగురు సభ్యులతో కూడిన బృందం చివరికి ఆ బృందంపై దాడి చేసి, వారిని బంధించడమా? లేకా హతమార్చడమో చేయాలని నిశ్చయించుకొనిరి. ఫలితముగా వారు అల్లాహ్ నామముతో దాడి చేసిరి. ఈ దాడి వలన అవిశ్వాసులలోని ఒకరు అమర్ బిన్ అల్ హ(జమి హతుడయ్యేను, మరో ఇద్దరు బంధించబడిరి. కాని నాలుగో వ్యక్తి తప్పించుకొని పారిపోయెను. ముసల్మానులు అతణ్ణి పట్టుకోలేకపోయారు. ఆ విధముగా అవిశ్వాసులను బంధించాలి లేదా హతమార్చాలి అనే వారి నిర్ణయం పూర్తి కాకుండా మిగిలిపోయినది. ఆ తరువాత ముసల్మానులు అవిశ్వాస ప్రయాణికుల సామాగ్రిని వశపర్చుకొనిరి. ఒకవైపు ఖురైష్‌ల వ్యక్తి తప్పించుకొని పారిపోయెను. కావున ఈ యుద్ధంను గూర్చి త్వరలోనే మక్కా వారికి సమాచారం అందునని భావించి అబ్దుల్లాహ్ బిన్ హజష్ మరియు వారి సహచరులు యుద్ధ సామాగ్రితో సహా వేగంగా మదీనాకు తిరిగి చేరుకొనిరి.

వ్యతిరేకులు ఈ విషయమై కావాలనే బృందంను పంపించడం జరిగింది, బాటసారులపై దాడి చేయడం జరిగిందని , ఇది తప్పుడు చర్య అని ఆరోపణలు చేయడం జరుగుతుంది. మొత్తానికి అనుచరులు ఖురైష్ బృందంపై దాడి చేసారనే విషయం ఆc హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం నకు తెలియగానే తీవ్ర అసంతృప్తిని వ్యక్తపర్చిరి. కథనములో ఈ విధముగా గలదు. ఈ బృందం ఆc హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదికి చేరుకొన్న తరువాత ఆc హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు జరిగిన ఘటన గూర్చి పూర్తిగా తెలిసిన తరువాత నేను మీకు పవిత్ర మాసంలో యుద్ధం చేయుటకు అనుమతి నివ్వలేదని తీవ్ర అసంతృప్తిని వ్యక్తపర్చిరి. అనంతరం శత్రువుల సామాగ్రి నుండి దేనిని స్వీకరించుటకు వారు (స) సముఖతను చూపకుండిరి. అందుకు అబ్దుల్లాహ్ మరియు వారి సహచరులు తీవ్ర పశ్చత్తాపానికి గురి అయిపోయారు. ఇకపై మనము అల్లాహ్, అతని ప్రవక్త అసంతృప్తి వలన నాశనమైపోయామని వారు భావించుకోసాగిరి. వారికి చాలా భయం కల్గింది. మదీనాలో ఉన్నటువంటి ఇతర అనుచరులందరు మీకు ఆదేశించనటు వంటి పనిని తలపెట్టి వచ్చారు. మీరు పవిత్ర నగరంలో, నిషేధిత మాసంలో యుద్ధం చేశారు. వాస్తవానికి మిమ్ములను యుద్ధం చేయడానికి ఏ మాత్రం పంపించలేదు కదా? అని అనుచరులు కూడ వారిని చాలా తీవ్రంగా మందలించిరి.

మరోవైపు ముస్లిములు పవిత్ర మాసపు పవిత్ర నియమములను ఉల్లఘించారని ఖురైష్‌లు కూడ ప్రచారం చేయడం మొదలు పెట్టారు. హత్యచేయబడిన వ్యక్తి అనగా అమ్రూ బిన్ అల్‌హజర్ ఒక గొప్ప సంపన్న కుటుంబానికి చెందిన వ్యక్తి. ఉత్బ బిన్ అబిఅ మక్కా నాయకుల మిత్రుడు కూడ. కావున ఈ ఘటణ ఆ సమయంలో ఖురైష్‌ల క్రోధాన్ని మరింతగా రగిలినట్లు చేసింది. ఫలితముగా వారు గతంలో కన్న తీవ్ర స్థాయిలో మక్కాపై దాడి చేయుటకు సన్నహాలు ప్రారంభించిరి. మొత్తానికి ఈ ఘటణ వలన ముసల్మానులలో, అవిశ్వాసులలో ఇరుపక్షాలలో నిషేధిత మాసంలో వారు దాడులు చేశారు చూడండి అని చేవులు నాన్చుకోవడం జరిగింది. హ(జత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో ఈ విధముగా వ్రాసారు. చివరికి ఈ క్రింది ఖుర్‌ఆన్ సూక్తి అవతరించడం వలన ముసల్మానులకు ఉపశమనం చేకూరింది.

అనగా పవిత్ర మాసము నందు యుద్ధంను గూర్చి నిన్ను వారడుగుదురు. (వారితో) నీవు ఇట్లనుము. దానిలో యుద్ధం చేయుట మహా పాపము. కాని అల్లాహ్ మార్గము నుండి ఆపుట, అతనిని నిరాకరించుట, పవిత్ర మస్జిద్ నుండి ఆపుట, అర్హత గల వారిని అచటి నుండి వెళ్ళగొట్టుట అల్లాహ్ దృష్టిలో దీని కంటే మహా పాపము. పీడనము హత్యచేయుటక కంటే నికృష్టము. వారికి శక్తి యున్నచో మీరు మీ ధర్మము నుండి వెనుదిరుగునంత వరకు వారు యుద్ధంను ఆపరు.

ఓ ముసల్మానులారా! అవిశ్వాసుల దుస్థితి ఏ విధముగా ఉందనగా వారు మీపై గల శత్రుత్వం వలన అంధులైనారు. ఫలితముగా వారు ఏ ప్రాంతంలోనైన ఏ సమయంలోనైన మీతో యుద్ధం చేయుటకు వెనుకాడరు. ఒకవేళ వారికి శక్తియే ఉన్నచో వారు తప్పకుండా మీరు మీ ధర్మమును వీడునంత వరకు మీతో యుద్ధం చేస్తూనే ఉంటారు.

కావున చరిత్ర ద్వారా నిరుపితమైనదేమనగా, ఇస్లాంనకు విరుద్దముగా ఖురైష్ నాయకులు హింసాత్మక ఘటణలను పవిత్రమాసంలో కూడ కొనసాగించేవారు. నిషేధిత మాసాలలో కూడ వారు యుద్దాలు చేయుటకు ప్రయత్నించేవారు. అంతేగాకా ఈ పవిత్ర మాసంలో నిర్వహించే

సమావేశాలు, ప్రయాణాల నుండి ప్రయోజనం పొందుతూ ఈ పవిత్ర మాసాలలోనే దాంబిక చర్యలకు గతంలో కన్న ఎక్కువగా పాల్పడుదురు. నిస్సిగ్గుగా తమ హృదయాలను అసత్యపు సంతృప్తి పర్చుకొనుటకై వారు ఈ గౌరవప్రదమైన మాసాలలో అటు ఇటు ప్రయాణాలు చేస్తుంటారు. దీనినే వారు నసి అని కూడ పిలుచుకుంటారు. వారు ముసల్మానులతో మక్కా విజయం వరకు ఈ విధానాన్నే కొనసాగించారు. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు ఉపయోగించిన పదాలు ఇలా గలవు. అవిశ్వాసులు నాశనం చేసి చూపారు. సులహ్ హుదేబియా కాలంలో ఒక పటిష్ట నియామావళి, నిబంధనలు ఉన్నప్పటికి అవిశ్వాసులు మరియు వారి అనుచర వర్గీయులు పవిత్ర ప్రాంతములో ముసల్మానులకు సహకరించు ఒక వర్గంపై ఖడ్గంతో దాడి చేశారు. ముసల్మానులు వారికి సహాయం అందించుటకు వెళ్ళినచో ముసల్మానులకు వ్యతిరేకముగా కూడ పవిత్ర ప్రాంతంలో ఖడ్గమును ఉపయోగించారు. మొత్తానికి పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తాలా అవతరింప జేసిన ఈ సూక్తి ద్వారా ముసల్మానులకు కొంత సంతృప్తి కలిగెను. ఖురైష్‌లు కూడ కొంత వరకు చల్లబడిరి.

ఆ కాలంలోనే బంధించబడిన అవిశ్వాస ఖైదీలను పరిహారము తీసుకొని వదలివేసిరి. ఆ ఇద్దరు ఖైదీలను ముసల్మానులు పట్టుకొచ్చారు. కాని అప్పటి వరకు సఅద్ బిన్ అబి వఖ్ఖాస్ మరియు ఉత్బ ఇరువురు తిరిగి రాలేదు. ప్రయాణంలో వీరు తమ ఒంటెలను పోగొట్టుకొనిరి. వారు తిరిగి మదీనాకు చేరుకోనందున ఒకవేళ వారు మక్కావారికి చిక్కినచో వారు ఖచ్చితముగా వీరిని ప్రాణాలతో ఉండనివ్వరని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని గూర్చి ఆందోళన చెందుచుండిరి. అందుకే వారు తిరిగి వచ్చే వరకు ఖైదీలను వదిలి వేయకూడదని భావించిరి. అవిశ్వాసులు తమ ఖైదీలను తీసుకొని వెళుటకు వచ్చినప్పుడు మా ఇద్దరు మిత్రులు తిరిగి వచ్చే వరకు మేము ఖైదీలను విడుదల చేయమని తెల్పిరి. మా మిత్రులు క్షేమముగా మదీనా చేరుకున్న తరువాత మీ ఖైదీలను విడుదల చేయుదును అప్పటి వరకు వారిని విడిచి పెట్టనని సమాధానమిచ్చిరి. ఆ ఇరువురు మిత్రులు క్షేమముగా మదీనా చేరుకున్న తరువాతనే పరిహారం తీసుకోని ఆ ఇద్దరు ఖైదీలను వదిలివేయడం జరిగింది. కాని ఆ ఇరువురు ఖైదీలలో ఒకరిపై మదీనాలో ఉన్నంత కాలంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సద్గుణాలు, ఇస్లాం బోధన, సత్యత ఎంతో ప్రభావంను చూపెను. ఫలితముగా అతడు స్వతంత్రము పొందిన తరువాత మక్కాకు తిరిగి వెళ్ళుటకు నిరాకరించి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హస్తముపై బైఅత్ చేసి ఇస్లాంను స్వీకరించెను. హుజూర్ (స) అనుచరులలో కలసిపోయెను. చివరికి వీరు బ ఇరే మవూన ఘటణలో వీరమరణం పొందిరి. ఆ అనుచరుని పేరు హకం బిన్ కైసాన్. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 330-334, రచయిత హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి))

ఒకవేళ బలవంతముగా, దౌర్జన్యముగా ముసల్మానులను చేసినచో ఈ విధముగా ఇస్లాంను స్వీకరించేవారు కాదు.

అబూ హుజైఫాను గూర్చి ఒక కథనములో ఈ విధముగా గలదు. వారు (రజి) బదర్ యుద్ధంలో తన తండ్రినితో యుద్ధం చేయుటకు ముందుకు వెళ్ళిరి. ఎందుకనగా వారి తండ్రి అప్పటి వరకు ఇస్లాంను స్వీకరించలేదు. అవిశ్వాసుల వైపు నుండి ముసల్మానులకు వ్యతిరేకముగా యుద్ధం చేయుచుండిరి. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని ఇలా చేయకూడదని నివారించిరి. అతనిని వదిలివేయుము, మరొకరు అతనితో యుద్ధం చేయుదురని కూడ తెల్పిరి. ఆ విధముగా ఆ యుద్ధంలో వీరి(రజి) తండ్రి, పిన్నాన్న, పిన్నాన్న కుమారుడు, సోదరుడు యుద్ధంలో ఇతరుల చేతులో హతులైనారు. బదర్ యుద్ధంలో వీరందరు మరణించారు. అయినా కూడ అబూ హుజైఫా ఈ విషయం పట్ల ఎంతో సహనంను పాటించారు. దేవుని ప్రీతిపై ప్రీతిని వ్యక్తపర్చిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల అల్లాహ్ తాలా చూపిన సహాయ సహకారాలపై కృతజ్ఞతలను చేసిరి. అనగా ఆ యుద్ధంలో విజయం చేకూర్చేను.

( తస్‌బీతు దాలాఇలు న్నబువ్వత్, అబ్దుల్ జబ్బార్, సంపుటి2, పుట 585, దారుల్ అరబియా బెహ్‌రూత్)

ఈ ఘటనను గూర్చి మరొక కథనము ఈ విధముగా లభిస్తుంది. ఈ కథనమును ఇబ్నే అబ్బాస్ ఉల్లేఖించిరి. మీలో ఎవరికైన అబ్బాస్ ఎదురుపడినచో అతనిని హతమార్చకుండా వదిలివేయుమని బదర్ యుద్ధం రోజున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులకు సూచించిరి. ఎందుకనగా వారు తప్పని పరిస్థితిలో యుద్ధంలో పాల్గొనుటకు వచ్చారు. అతనిని బంధించుము, కాని హతమార్చకుము. ఈ విషయం ఎప్పుడైతే అబూ హుజైఫా వరకు చేరినదో వారు(రజి) ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందర ఈ విధముగా సమాధానం ఇవ్వకున్నను తన మిత్రునితో ఇలా అనిరి. మనము మన తండ్రులను, సోదరులను, బంధువులను హతమార్చుకోవాలి. కాని అబ్బాస్ వదిలిపెట్టాలా?. దేవుని ప్రమాణం!. ఒకవేళ అబ్బాస్ నాకు ఎదురు పడినచో నేను తప్పకుండా అతనిపై ఖడ్గంతో దాడి చేయుదును. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఈ విషయం తెలియగానే వెంటనే హజ్రత్ ఉమర్‌ను హుజూర్ (స) ఇట్లు ప్రశ్నించిరి. ఓ అబా హఫ్స్! దేవుని ప్రవక్త పిన్నాన్నపై కూడ ఖడ్గంతో దాడి చేయుదురా?. హజ్రత్ ఉమర్ ఇలా తెల్పిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మొదటిసారిగా నన్ను అబా హఫ్స్ అనే పేరుతో నన్ను పిలిచినారు. అందుకు హజ్రత్ ఉమర్ (రజి) ఇలా సమాధానమిచ్చిరి. ఓ రసూలుల్లాహ్! ఎవరైతే ఇలా అభిప్రాయ పడ్డారో వారిలో దాంభికము గలదు. కావున మీరు నాకు అనుమతి నిచ్చినచో నేను అతని తల నరికివేయుదును. హజ్రత్ అబూ హుజైఫా మరల ఇట్లు తెల్పిరి. హజ్రత్ ఉమర్ విన్నపంను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిరాకరించిరి. అనగా అలా చేయకూడదని ఆదేశించిరి. మరల హుజైఫా ఇట్లు తెల్పిరి. ఆరోజు నేను ఉచ్చరించిన ఆ మాటకు నేను ఆ నాటి నుండి ప్రశాంతతను కోల్పాయాను. నా మనశ్శాంతికి భంగం చేకూరు పదాలను నేను ఉచ్చరించాను. వీరమరణం మరేది నన్ను దాని దుష్ప్రభావం నుండి కాపాడలేదు. నేను ఇస్లాం కొరకు వీరమరణం పొందిన రోజునే నేను దాని దుష్ప్రభావం నుండి కాపాడబడినానని భావించుకొందును. కథకుడు ఇలా తెలిపెను. చివరికి అబూ హుజైఫా యమామ యుద్ధంలో వీరమరణం





పొందిరి. (ముస్తద్రికుల్ అల్ సహీహైన్, సంపుటి3, పుట 247-248, హదీస్ 4988, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002) ఆవేశంతో ఒక మాట నోరు జారింది. కాని తరువాత దాని వలన భయం పట్టుకుంది. జీవితమంతయు ఆ భయంతోనే కొనసాగడం జరిగింది. చివరికి వీరమరణం పొందడం జరిగింది.

హజ్రత్ ఆయిషా (రజి) ఇలా ఉల్లేఖించిరి. అన్యారాధుల హతులను ఒక గుంటలో లేదా బావిలో పడవేయాలని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. వారిని అందులో పడవేయగా రసూలుల్లాహ్ సల్లల్లాహ్ అలైహి వసల్లం వారిని ఉద్దేశిస్తూ ఆ బావి వద్ద నిలబడి ఇలా అనిరి. ఓ బావిలో ఉన్న ప్రజలారా!, మీ దేవుడు మీ గురించి చేసిన వాగ్దానమును నెరవేర్చినట్లుగా మీరు గుర్తించారా?. అనగా విగ్రహాలు. నేను మాత్రం నా దేవుడు చేసిన వాగ్దానమును నిశ్చయముగా సత్యముగానే పొందాను. ఒకవేళ అల్లాహ్ తాలాతో కోరుకున్నచో మీకు తప్పకుండా శిక్షించబడేవారు. మరల ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. మొత్తానికి నేను మాత్రం అల్లాహ్ తాలా నాతో చేసిన వాగ్దానంను అనగా నేను వారిని శిక్షించెదను, వారు నీపై విజయం సాధించలేరు నుసత్యముగానే పొందాను. అందుకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు ఈ విధముగా ప్రశ్నించిరి. ఓ దైవ సందేశహరుడా!. మీరు ఈ మరణించిన వారితో మాట్లాడుచున్నారా?. అప్పుడు హుజూర్ (స) నిశ్చయముగా వీరు మీ ప్రభువు మీతో చేసిన వాగ్దానమే సత్యమని తెలుసుకున్నారు అని సమాధానమిచ్చిరి.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశానుసారం అన్యారాధులను పాడుబడిన బావిలో వేసినప్పుడు హజ్రత్ అబూ హుజైఫా ముఖములో అసంతృప్తి అనవాళ్ళు కనిపించాయి. ఎందుకనగా వారి తండ్రిని కూడ ఆ బావిలోనే వేయసాగిరి. హుజూర్ (స) అబూ హుజైఫా (రజి)తో ఇట్లనిరి. ఓ అబూ హుజైఫా! దేవుని సాక్షిగా తెల్పుచున్నాను. నీ తండ్రితో వ్యవహరించు విధానము నీకు చెడుగా గోచరిస్తున్నట్లు కనిపిస్తుంది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అడిగిన ఈ ప్రశ్నకు హజ్రత్ అబూ హుజైఫా ఇట్లు సమాధానమిచ్చిరి. ఓ దైవ సందేశహరుడా!, దేవుని ప్రమాణం. నాకు అల్లాహ్ మరియు అతని ప్రవక్త విషయంలో ఎలాంటి సందేహం లేదు. కాని నా తండ్రి నిజాయితి పరుడు, ధైర్యవంతుడు, సలహానిచ్చువాడు. అతడు అర్థం చేసుకున్న విషయాన్ని సత్యమని భావించేవాడు. కాని అందులో ఎలాంటి దురుద్దేశం లేదు. కావున అతడు మరణించుటకు ముందు ఇస్లాంను స్వీకరించు భాగ్యమును కల్పించమని నేను అల్లాహ్‌ను వేడుకునేవాడిని. కాని అలా సాధ్యము కాదని నేను తెలుసుకున్న తరువాత ఇక అవకాశం లేదని భావించాను. చివరికి అతని స్థితి అతని కర్మల ప్రకారం జరిగింది. ఈ విషయమే నన్ను బాధిస్తుంది. అప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హుజైఫా క్షేమము కొరకు దుఆ చేసిరి.

(అల్ ముస్తద్రికుల్ అలా సహిహైన్, సంపుటి 3, పుట 249, హదీస్ 4995, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2002).

హజ్రత్ అబూ హుజైఫా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలసి అన్ని యుద్ధాలలో పాల్గొను భాగ్యమును పొందిరి. హజ్రత్ అబూ బకర్ సిద్దీఖ్ (రజి) ఖిలాఫత్ కాలంలో యమామ యుద్ధంలో 53 లేదా 54 సంవత్సరాల వయస్సులో వీర మరణం పొందిరి.

(అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 62, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

ఇప్పుడు నేను మన జమాఅత్‌కు సుదీర్ఘ కాలముగా సేవలందించిన పెద్దలు ప్రొఫెసర్ సవూద్ అహ్మద్ ఖాన్ ఢిల్లి గారిని గూర్చి ప్రస్తావించెదను. వీరు కొన్ని రోజుల క్రితం జనవరి 21న దైవ నిమిత్తం ప్రకారం పరమపదించిరి. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరి తండ్రి గారైన హజ్రత్ ముహమ్మద్ హసన్ ఆసాన్ దిహ్ల్వి (రజి) గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులలో ఒకరు. అదే విధముగా క్రీ॥ శే॥ వారి తాత గారు కూడ అనగా హజ్రత్ మహమూద్ హసన్ ఖాన్ (రజి) గారు పటియాల ఉపధ్యాయులు కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులలో ఒకరు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ 313 మంది అనుచరుల ప్రస్తావనలో వీరి నామమును 301సంఖ్యలో " మౌల్వీ మహమూద్ హసన్ ఖాన్ పటియాలా ఉపాధ్యాయ ఉద్యోగస్తులు " అని పేర్కొన్నారు. (జమీమ రిసాల అంజామే ఆథమ్, రుహాని ఖజాయిన్ సంపుటి 11, పుట 328)

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ రచన " సిరాజే మునీర్"లో "అతిథి గృహము మరియు వంటశాల మొ॥లగు నిర్మాణం కొరకు చెల్లించు చందా వివరముల పట్టిక" అనే అంశంలో వీరి పేరును " మౌల్వీ ముహమూద్ హసన్ పటియాల గారు " అని పొందుపర్చడం జరిగింది. (సిరాజే మునీర్, రుహాని ఖజాయిన్ సంపుటి 12, పుట 85-86)

ప్రొఫెసర్ సవూద్ ఖాన్ గారి తండ్రి గారైన హజ్రత్ ముహమ్మద్ హసన్ ఆసాన్ దిహ్ల్వి (రజి) గారు 10లేదా 12 సం॥ వయస్సులోనే వారు ఖుత్బా ఇల్‌హామియా సందర్భమును స్వయముగా ఖాదియాన్‌కు చేరుకొని ఆ వైభవోపేతమైన సంకేతమును తమ కన్నులతో వీక్షించే భాగ్యమును పొందినారు.

(నఅయి జిందగి, మసవూద్ హసన్ ఖాన్ దిహ్ల్వి, పుట 107, ప్రచురణ లజ్నా ఇమా అల్లాహ్ లాహోర్ 2007).

ప్రొఫెసర్ సవూద్ ఖాన్ గారు 1945లో తమ జీవితంను అంకితం చేశారు. వీరు అలిఘడ్ విశ్వవిద్యాలయం నుండి ఫార్సిలో బి.ఏ ఆనర్ పూర్తి చేశారు. వీరితో పాటు వీరి సోదరుల జీవిత అంకితమును గూర్చి ప్రస్తావిస్తూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అనుహు 1955లో ఒక జుమ ప్రసంగంలో ఈ విధముగా తెలిపారు. "మాష్టర్ ముహమ్మద్ హసన్ ఆసాన్ గారు చూపిన నడవడిక కూడ ఎంతో గొప్పదని నేను భావిస్తున్నాను. వారొక సాధారణ ఉపాధ్యాయులు, పేదవారు. వారు ఉపవాసం ఉంటూ తమ పిల్లలను చదివించి, పట్టభద్రులను చేశారు.ాపై 7గురు కుమారులలో 4గురు కుమారులను జమాఅత్ కొరకు అంకితం చేశారు. ఆ 4గురు ప్రస్తుతం జమాఅత్‌కు సేవ చేయుచున్నారు. వారందరు జీవిత అంకితం భావంను పూర్తి చేయు స్ఫూర్తితో ధార్మిక సేవలందిస్తున్నారు." మరల వారిట్లనిరి. "ఒకవేళ ఈ పిల్లలు జీవిత సమర్పితులు కానిచో వీరందరు కలసి బహుశా 10 నుండి 20 సంవత్సరాల

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

దుఆ ఆశించువారు: దర్గా , జమాఅత్ అహ్మదియ్య విశాఖపట్నం. (ఆంధ్ర ప్రదేశ్)

| ఇమామ్ వాక్యములు | **"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు"** **(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

దుఆ ఆశించువారు: మహ్‌మూద్ అహ్మద్ బాబు, అమీర్ జిల్లా మహ్‌బూబ్ నగర్ (తెలంగాణ)

వరకు వీరి తండ్రి గారి పేరును నిలబెట్టేవారు. నా ఈ జుమా ప్రసంగం ప్రచురించిన తరువాత దీనిని చదివి మా తండ్రి గారు చాలా గొప్పవారని భావించేవారు. " హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఇట్లనిరి. "నా ఈ జుమా ప్రసంగం ప్రచురించిన తరువాత లక్షల మంది అహ్మదీయులు ముహమ్మద్ హసన్ ఆసాన్ గారి పేరును ఉచ్చరిస్తూ పొగిడేవారు. చూడండి వీరు ఎంత ధైర్యవంతులో, నిరుపేద అయినప్పటికి తన పిల్లలను ఏ విధముగా పట్టభద్రులను చేశాడో అని చెప్పుకునేవారు. ఆ తరువాత వారిలో 4గురిని జమాఅత్ కొరకు అప్పగించిరి." అనగా జీవిత సమర్పితులను చేసిరి. " మరల ఆ పిల్లలు కూడ ఎంతో పుణ్యాత్ములుగా వెలిసారు. వారి తండ్రి త్యాగాన్ని స్వీకరించారు. వారి తండ్రి నిర్ణయంపై కట్టుబడి ఉన్నారు." (నఅయి జిందగి, మసవూద్ హసన్ ఖాన్ దిహ్ల్వి, పుట 208, ప్రచురణ లజ్నా ఇమా అల్లాహ్ లాహోర్ 2007).

జూన్ 1946 నుండి అక్టోబర్ 1949 వరకు సవూద్ ఖాన్ గారు తాలిముల్ ఇస్లాం హైస్కూల్ ఖాదియాన్‌లో భోదించినారు. అక్టోబర్ 1949 నుండి కొన్ని నెలల వరకు జామిలో ఆంగ్లమును భోదించు ప్రొఫెసర్‌గా బాధ్యతలు నిర్వహించారు. 1950లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని (రజి) ఘానాలో జమాఅత్ సేవలందించుటకు వీరిని ఘానాకు పంపించిరి. (తారేఖే అహ్మదియ్యత్ సంపుటి 14, పుట 286).

వీరు అహ్మదియ్య సెకండ్రి స్కూల్ ఘానకు వైస్ ప్రిన్సిపల్‌గా కూడ బాధ్యతలు నిర్వహించిరి. అందుకొరకు వారు ఏప్రిల్ 30, 1950లో వారు కరాచి నుండి బయలుదేరినారు. జూన్ 30కి కమాసికి చేరుకున్నారు. అనగా వీరు మే మరియు జూన్ రెండు మాసాలు ప్రయాణం చేసి అక్కడికి చేరుకున్నారు. (నేడు మనం 5 లేదా 6 గంటలలో అక్కడికి చేరుకుంటాము). కమాసిలో గల అహ్మదియ్య సెకండ్రి స్కూల్‌లో జులై 1వ తేది నుండి పాఠలు చెప్పడం ప్రారంభించారు. (నఅయి జిందగి, మసవూద్ హసన్ ఖాన్ దిహ్ల్వి, పుట 276-277, ప్రచురణ లజ్నా ఇమా అల్లాహ్ లాహోర్ 2007).

వారు చేసిన ప్రయాణం ఇన్న రోజులు ఎందుకు పట్టినది?. ఈ విషయమును తెల్పుచూ వారి సోదరుని కుమారుడు ఇర్ఫాన్ ఖాన్ గారు ఇలా వ్రాసి పంపినారు. వారు తమ మొదటి నియామకం వలన రబ్వా నుండి ఘానాకు బయలుదేరారు. మూడు నెలల తీవ్ర బాధను (బహుశా రెండు నెలల కాలం ఇది) అనుభవించిన తరువాత వారుకమాసికి చేరుకొనిరి. ఆ కాలంలో ఓడలను మార్చుకుంటూ ప్రయాణం చేసేవారు. విమానంలో కాకుండా వారు ఓడలలో ప్రయాణం చేసేవారు. ఈ క్రమంలో వారు కూడ కరాచి నుండి అదన్‌కు ప్రయాణమయ్యారు. 160 రూపాయలలో భోజనం సౌకర్యంలేని టికెట్‌ను వారు తీసుకున్నారు. అదన్ నుండి ఘానా వరకు వారు ఓడలోనే కాకుండా బస్సులు, ట్రక్కులు, విమానంలో ప్రయాణించి చివరికి నైజిరియాకు చేరుకున్నారు. నైజీరియా నుండి విమానంలో వెళ్ళుటకు వారు 55 ఫౌండ్ల కొరకు తమ వద్ద ఉన్న ఇనుపపెట్టెను, ఇతర వస్తువులను అమ్ముకొనిరి. తమ నిత్యవసర వస్తువులను ఒక దుప్పటిలో కట్టుకొనిరి. ఆ తరువాత నైజీరియా మిషన్ హౌజ్ నుండి వారికి ఘానా వరకు వెళ్ళుటకు బస్సు టికెట్ కొరకు డబ్బులు ఇచ్చిరి. 1950లో నైజీరియా చేరుకొనుటకు వీరు ఓడలో ప్రయాణం చేశారు. తమ వస్తువులను కూడ విక్రయించారు. ఆ తరువాత నైజీరియా నుండి ఘానా వరకు బస్సులో ప్రయాణం చేశారు. తారీఖే అహ్మదియ్యలో పొందుపర్చినట్లుగా 1950లో తూర్పు, పశ్చిమ ఆఫ్రికా మరియు హాలెండ్ కొరకు పంపిన 8 మంది అహ్మదియ్య ముబల్లిఘీన్‌లలో వీరి పేరు అందరి కన్న ముందు వరసలో గలదు. 1వ సంఖ్యలో సవూద్ అహ్మద్ ఖాన్ ఘానా కొరకు (ప్రయాణం 25అమాన్ 1329 హిజ్రి, లాహోర్ నుండి) అని లిఖించబడి యున్నది.

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 14, పుట 286)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఆదేశానుసారం 1958లో వారు పాకిస్తాన్‌కు తిరిగి వచ్చిరి. పంజాబ్ విశ్వవిధ్యాలయం నుండి వారు చరిత్రలో ఎం.ఏ చేశారు. హిస్టరీలో వారు తరువాత కాలంలో ఎం.ఏ చేశారు. ఆ సందర్భములోనే వారి తండ్రిగారైన హజ్రత్ ముహమ్మద్ హసన్ ఆసాన్ దిహ్ల్వి గారు ఆగష్టు 1955లో పరమ పదించారు. వారు ఘానాలో ఉండగానే వారి తండ్రిగారు పమరపదించారు. మరల 1961లో ఘానాలో వీరికి నియామకం ఇచ్చిరి. అక్కడ వారికి 1968వరకు పూర్తిగా సేవలందించు భాగ్యము లభించినది.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మహుల్లాహ్ తాలా అనుమతితో హుజూర్ (రహ్మ) యూరప్‌ను పర్యటిస్తున్న సమయంలో రబ్వాలో గల మస్జిద్ ముబారక్‌లో మఘ్‌రిబ్ నమాజ్ తరువాత మజ్లిస్ తల్కీనే అమల్ అనే కార్యక్రమమును నిర్వహించిరి. ఆ కార్యక్రమము ప్రకారం ప్రతిరోజు 15 నిమిషాల వరకు శిక్షణ తరగతులు నిర్వహించబడెవి. ఈ కార్యక్రమము జులై 7 నుండి ప్రారంభవించబడినవి. ఎంతో ఆసక్తితో వీటిని ఆలకించేవారు. విజ్ఞాన తరగతులుగా పేరు సాధించాయి. ఈ కార్యక్రమములో ఏ ఏ విధ్యావేత్తల ఉపన్యాసాలు జరిగినవో వారిలో వీరు కూడ ఒకరు. (తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 4, పుట 392-393)

జల్సా సాలాన సందర్భమున ఉపన్యాసముల అనువాదములను ప్రారంభించిన తరుణంలో వీరికి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలీస్ (రహ్మ) గారి ఉపన్యాసమును ఆంగ్లమును అనువాదించు భాగ్యము లభించినది. రబ్వాలో నిర్వహించిన చివరి జల్సా వరకు వీరు ఈ బాధ్యతలను నిర్వహించారు.

ప్రొఫెసర్ సవూద్ ఖాన్ గారు మరణించిన తరువాత వారి పొరుగున ఉన్నటువంటి ఫజలే ఇలాహిగారు చాలా బాగాఏడ్చారు. ఇలాంటి పొరుగువారు ప్రతి ఒక్కరికి దొరకరని వారు వీరిని గూర్చి తమ అభిప్రాయమును వెల్లడించిరి. ఎంతో సాధారణ స్వభాం కల్గిన విద్యావేత్తలు వీరు.

వీరికి ఒక కూతురు ఇద్దరు కుమారులు గలరు. వీరి కుమారుడు సఅద్ సవూద్ ఖాన్ గారు యూ.కేలోని ఒక జమాఅత్‌కు సదర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అల్లాహ్ తాలా వారి స్థాయిని పెంచుగాకా!, వాస్తవానికి వీరి గురించి వ్రాసిన కంటే ఎక్కువ విశిష్టలు వీరు కల్గి ఉండిరి. ఖిలాఫత్ పట్ల చాలా ప్రేమ, విధేయత కలిగి యుండేవారు. ఈ విషయంలో గొప్ప ప్రామాణజకము యుండెను. వారి సంతానము నకు కూడ అల్లాహ్ తాలా ఎల్లప్పుడు ఖిలాఫత్ మరియు జమాఅత్‌తో కలిసి ఉండుటకు అనుగ్రహించుగాకా! వారి స్థాయి అంతస్థులను పెంచును గాకా!. నమాజ్ తరువాత నేను వీరి పరోక్ష జనాజ నమాజ్‌ను చదివింతును.

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
Love for All Hatred for None
9949356387
9949146660
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
| --- | --- |

దుఆ ఆశించువారు: ముహమ్మద్ నజీర్ అహ్మద్, అమీర్ జిల్లా వరంగల్ (తెలంగాణ)

(జులై 31, 2017. సోమవారం.)

ఈ రోజు కార్యక్రమము ప్రకారం కబాబీర్ (ఫలస్తీన్), గాంబీయా, హేటి, ఫలస్తీన్, కరోషియా, సైపర్స్, ఇండోనేషియా, నేపాల్, అమెరికా, హెంగిరీ మరియు దక్షణ కోరియా నుండి వచ్చిన అతిథులు మరియు బృంధాలు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బెనస్రిహిల్ అజీజ్‌తో భేటి కావడం కోసం సిద్ధంగా ఉన్నారు. ఈ భేటి కార్యక్రమము ఉదయం 11 గంటల 10 నిమిషాలకు ప్రారంభమైనది.

హుజూర్ అన్వర్‌తో కబాబీర్ బృంధపు భేటి.

కబాబీర్ (ఫలస్తిన్) నుండి ఈ సంవత్సరము 57 మందితో కూడిన ఒక బృంధం వచ్చినది. ఈ బృంధంతో హుజూర్ గారి భేటి కార్యక్రమము మహమూద్ ప్రాంగణములో ఏర్పాటు చేయడైనది. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ బృంధ సభ్యులందరి క్షేమములు అడిగి తెలుసుకొనిరి. మరియు జల్సా కార్యక్రమాలను గూర్చి చర్చించిరి.

ఒక మహిళ తనను ఇలా పరిచయం చేసుకొనెను: నేను రెండవ సారి జల్సాలో పాల్గొన్నాను. మేమందరము జల్సాలో పాల్గొన్నందుకు మాకు ఎంతో ఆనందముగా ఉంది. జల్సా ఏర్పాట్లన్నియు చాలా భాగున్నాయి. మరల వారిట్లు తెల్పిరి: మా కుటుంబములో నేను ఒక్కరినే అహ్మదియురాలిని, మిగిలిన వారు భయభ్రాంతులకు గురి అవుచున్నారు. వారు అహ్మదీయ్యత్ స్వీకరించుటకు అల్లాహ్ అవకాశం కల్పించవలెనని దుఆ చేయమని కోరుకుంటున్నాను. అందుకు హుజూర్ అన్వర్ గారు ఇలా సమాధానం ఇచ్చిరి. " అల్లాహ్ తాలా అనుగ్రహించుగాకా!. "

మరొక మహిళ ఇలా పరిచయం చేసుకొనెను:హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా గారి ప్రసంగాలు మాకు ఒక నూతన విజ్ఞానాన్ని ప్రసాధించాయి. ప్రసంగాలన్నియు ఎంతో గొప్పగా గలవు. మేము ఎన్నో విషయాలను నేర్చుకున్నాము. మా విజ్ఞానం కూడ పెరిగింది.

మరొక సభ్యుడు ఇలా తెలిపెను: జల్సా సాలాన సమయంలో వర్షం కురిసింది. ఇందుకు ఏదైన ప్రత్యేకత ఉన్నదా? అని అడుగగా, హుజూర్ అన్వర్ గారు " వర్షం శుభసూచకం, కరుణామయం. వర్షం కురిసిన కూడ జల్సా ఏర్పాట్లన్నియు నిరాటకంగా కొనసాగాయి. వర్షం ఎక్కడ ఆటంకముగా మారలేదు. "

మరొక సభ్యుడు అరబ్ దేశాలలో నేడు ఏర్పడిన క్లిష్ట పరిస్థితులు, వారి మధ్య అంతర్గత యుద్ధాలు, అక్కడ జరుగుతున్న విద్వాంసంను గూర్చి చర్చిస్తూ, ఈ యుద్ధాలు ఏ విధముగా అంతమొందుతాయని ప్రశ్నించిరి. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా గారు ఈ విధముగా సమాధానం ఇచ్చిరి: వాస్తవమేమనగా ఏ ఆయుధాలతో వారు యుద్ధాలు చేయుచున్నారో ఆ ఆయుధాలను వారికి దజ్జాల్ శక్తులు అమ్ముచున్నాయి. వాటికి కేవలం ధనమే లక్ష్యం. ఆయుధాలను ఎక్కడ ఉపయోగిస్తున్నారు అనే విషయం వారికి అవసరం లేదు. వారికి కేవలం ధనమును సంపాధించాలనే లక్ష్యము ఒక్కటే గలదు. అందుకే వివేకంతో ఆలోచించండని ముసల్మానులకు నచ్చుజెప్పండి. వారు స్వయముగా తమ స్వహస్తాలతోనే తమను తాము నాశనం చేసుకుంటున్నారు. ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దజ్జాల్ శక్తుల నుండి దూరముండమని హితోపదేశం చేశారు. అందుకే ఈ కాలపు ఇమాం మరియు మసీహ్ మౌవూద్‌ను విశ్వసించినప్పుడే దజ్జాల్ మోసాల నుండి రక్షించబడుదురు. ఈ కాలపు ఇమాంను విశ్వసించనందుకే వారు దజ్జాల్ ఒడిలోకి చేరుతున్నారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు కబాబీర్ సదర్ ఖుద్దాముల్ అహ్మదియ్య ( అహ్మదీయ యువకుల నాయకుడిని) ను ఉద్దేశించి ఇలా సలహా ఇచ్చిరి: కబాబీర్ జల్సా కార్యక్రమాలలో, నిర్వాహణ పనులలో యువకులను పాల్గొనునట్లు చేయగలరు. ఒక సదర్ గా యువకులను జల్సా విధులలో భాగస్వాములను చేయడం మీ బాధ్యత. జల్సా పనులలో వారిని చేర్పించాలి. యువకులను మనము ఏవిధముగా జల్సా కార్యక్రమాలలో, పనులలో భాగస్వాములము చేయగలము అనే విషయంపై కబాబీర్ అధ్యక్షుల వారితో చర్చించండి.

మరల హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా ఈ విధముగా సూచించిరి: మీ యువకులు మస్జిద్‌కు వచ్చి నమాజ్ సల్పేలా, క్రమం తప్పకుండా ఎం.టి.ఏ కార్యక్రమాలు చూసేలా, నా జుమా ప్రసంగాలు, ఉపన్యాసములను వినేలా వారికి శిక్షణ ఇవ్వగలరు.

కబాబీర్ బృంధంతో హుజూర్ గారి భేటి 11 గంటల 50 నిమిషముల వరకు కొనసాగింది. భేటి తరువాత బృంధ సభ్యులందరు కుటుంబాల వారిగా హుజూర్ అన్వర్‌తో కలసి ఒక ఫోటో తీయించుకునే భాగ్యమును పొందారు.

చదువుకునే విద్యార్థులందరికి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ప్రేమతో పెన్నులను, చిన్న పిల్లలకు చాక్లెట్స్‌ను పంచిపెట్టారు.

గ్యాంబీయాకు చెందిన వ్యవసాయ మంత్రివర్యులు హుజూర్ గారితో భేటి:

కబాబీర్ బృంధంతో భేటి అయినా తరువాత హుజూర్ అన్వర్ తమ కార్యలయమునకు వెళ్ళారు. అక్కడ ప్రోగ్రాం ప్రకారం గాంబియా నుండి వచ్చిన అక్కడి వ్యవసాయ మంత్రివర్యులు ఉమర్-ఏ-జాల్వీ గారు హుజూర్ అన్వర్‌ను మర్యాద పూర్వకముగా కలుసుకునే భాగ్యమును పొందారు.

ఈ క్రమంలో హుజూర్ అన్వర్ వారితో గాంబియాకు చెందిన వ్యవసాయ శాఖ తన స్వయం ప్రాతిపత్తిపై కొనసాగుతుందా? అని అడిగి తెలుసుకొనగా, అందుకు మంత్రి వర్యులు ఇంకా స్వయం ప్రాతిపత్తిపై కొనసాగడం లేదని సమాధానం ఇచ్చారు.

హుజూర్ అన్వర్ మరల ఇలా తెల్పినారు. గాంబియా తన జనాబా ప్రాతిపధికలో, విస్తీర్ణంలో చిన్న దేశం, కావున వ్యవసాయ పరంగా అది స్వయం ప్రాతిపత్తిని కల్గి ఉండవచ్చును.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గాంబియా అధ్యక్షుల వారిని ఉద్దేశిస్తూ ఇలా తెల్పిరి: మీరు ప్రణాళిక సిద్ధం చేయండి, పాకిస్తాన్ నుండి వ్యవసాయ విభాగంలో అనుభవం గలవారిని అక్కడికి పంపించ వచ్చును. వ్యవసాయ రంగంలో కూడ అధునాతన యంత్రాలను ఉపయోగించి లాభాలు ఆర్జించవచ్చును.

మరల హుజూర్ అన్వర్ ఇలా తెల్పిరి: గాంబియాలో మేము మీకు ఆదర్శవంతమైన గ్రామాలను ఏర్పాటు చేసి ఇచ్చెదము. ఒక విధముగా చెప్పదలచినచో గాంబియాలోని ఒక మారుమూల ప్రాంతములో ఈ ప్రణాళిక ఆచరించబడుతుంది. ఆయా ప్రాంతాలలో సూర్యరశ్మి ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం జరుగుతుంది. ప్రతి ఇంటికి నీటి సౌకర్యం కల్పించడం కోసం పైపు లైన్‌లు వేస్తున్నారు. ఒక పెద్ద నీళ్ల ట్యాంక్‌ను నిర్మించడం జరుగుతుంది. వ్యవసాయ క్షేత్రం, యంత్రాల పరిరక్షణ, అందుకు తగిన శిక్షణ కార్యక్రమాలను నేర్పుటకు ఒక శాఖ పరమైన వ్యవస్థను ఏర్పాటు చేయడం జరుగుతుంది. పటిష్టమైన రహదారులు, రహదారులకు ఇరువైపుల వీది దీపాలను కూడ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఒకవేళ మస్జిద్ లేకున్నచో ఆ ఆదర్శగ్రామంలో మస్జిద్‌ను కూడ నిర్మించడం జరుగుతుంది.

ఈ విషయంపై మంత్రి వర్యులు మాట్లాడుతు, నేను మిమ్ములను ఎంతో గౌరవప్రధమైన స్థాయిలో చూస్తున్నాను. జమాఅత్ అహ్మదియ్య వివిధ శాఖలలో గాంబియా దేశ ప్రజలకు ఎన్నో విధాలుగా సేవలందిస్తుంది. మేము వాటికి ప్రాధాన్యత ఇచ్చెదము. ఆపై మీకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెల్పుచున్నాము.

మరల జల్సా సాలాన విషయమును చర్చిస్తూ మంత్రి వర్యులు ఇలా మాట్లాడిరి: జల్సా ఏర్పాట్లు, క్రమ శిక్షణ ఎంతో భాగున్నాయి. 30 వేలకు పైగ జనులు ఒకే ప్రాంతములో ఎంతో సురక్షితముగా కూర్చున్నారు.ఎలాంటి తగాదలు, గొడవలు ఎక్కడ కనిపించలేదు. ఇలాంటి ప్రశాంతవంతమైన వాతవరణంతో నేను చాలా ప్రభావితుడిని అయ్యాను. నేను ఇక్కడ చాలా విషయాలను నేర్చుకున్నాను. గాంబియాలో కూడ ఇలాగే జల్సాలను నిర్వహించగలరు. మేము కూడ ఈ విధముగానే నడుచుకుంటాము.

అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు " ఇన్షా అల్లాహ్ నేను గ్యాంబీయా పర్యటనకు వచ్చెదను" అని తెల్పిరి.

(12వ పేజి తరువాత)

ఇదే కారణమున అల్‌హకమ్, అల్‌బదర్ పత్రికలను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన రెండు హస్తములుగా పేర్కొనిరి.
(జిక్రె హబీబ్ పుట 193, తారీఖె అహ్మదియ్యత్ సంపుటి 2 పుట 236)

క్రీ.శ. 1934లో అల్‌హకమ్ పునఃప్రారంభము సందర్భమున ఒక ప్రత్యేక సందేశమిచ్చుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లు వ్రాసిరి.

"సంస్థ మొట్ట మొదటి పత్రిక అల్ హకమ్. దీనికి మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చివరి రోజులలో బదర్‌కు సేవ చేయు అవకాశము లభించినదో అది కోట్లు ఖర్చు పెట్టినను మరో పత్రికకు లభించదు".

(తారీఖె అహ్మదియ్యత్ సంపుటి 2 పుట 643)

**రచనలు:-**

రచనను వారు జీవితాంతం కొనసాగించిరి. ఇది 60 సం॥ల సుదీర్ఘ కాలము వరకు కొనసాగినది. ఈ కాలములో వారు సుమారు 50 కంటే అధిక పుస్తకములను రచించిరి. వీటిలో హయాతె అహ్మద్ ఆరు సంపుటములలో గలదు. ఇదే విధముగా సీరత్ హజ్రత్ అమ్మాజాన్ రజి. అస్మావుల్ ఖుర్‌ఆన్ ఫిల్ ఖుర్‌ఆన్, ఖుర్‌ఆనీ దుఆఓఁ కె అస్రార్, అమ్సాలుల్ ఖుర్‌ఆన్, హయాత్ మీర్ నాసిర్ నవాబ్ రజియల్లాహు అన్‌హు, రహ్మతుల్లిల్ ఆలమీన్ ఫీ కితాబిమ్ముబీన్ ప్రఖ్యాతి గాంచిన పుస్తకములు.

వారు తమ జీవితములోని చివరి రోజులను సికింద్రాబాద్‌లో హజ్రత్ అబ్దుల్లాహ్ అలాహ్‌దీన్ గారితో అలాహ్‌దీన్ బిల్డింగ్‌లో గడిపినారు. అక్కడ వారు తమ స్వంత పనులతో పాటు రచన, జామఅత్ సేవలు, దర్సుల్ ఖుర్‌ఆన్‌ను జీవితమంతా కొనసాగించినారు. గౌ॥ మౌలానా హకీమ్ ముహమ్మద్దీన్ గారొకసారి నాకిట్లు తెలిపిరి. హజ్రత్ షేఖ్ యాకూబ్ అలీ ఇర్ఫాని రజియల్లాహు అన్‌హు హైద్రాబదాద్‌లోని జూబ్లి హాల్లో ప్రతి రోజు క్రమం తప్పకుండా పవిత్ర ఖుర్‌ఆన్ దర్స్ బోధించేవారు. ఒక రోజు నేను చూడగా దర్స్‌లో క్రీ.శే. గౌ॥ హాఫిజ్ సాలిహ్ ముహమ్మద్ అలాహ్‌దీన్ తప్ప మరెవ్వరు లేకుండిరి. మీరు ఒక్క వ్యక్తి కొరకే దర్స్ బోధించుచున్నారని మౌల్వీ గారడగగా నేను దర్స్ కూడ కేవలం ఈ నవయువకుని కొరకే బోధించుచున్నాని హజ్రత్ షేఖ్ యాకూబ్ అలీ ఇర్ఫాని రజియల్లాహు అన్‌హు సమాధానమిచ్చిరి.

శ్రోతలారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులు ఎంత మేరకు వ్యక్తిత్వమును గుర్తించే వారో, ఎవరు ఎంత వరకు లబ్ది పొందుతారో దైవ కాంతితో తెలుసుకునేవారో గమనించండి. ఇదే క్రీ.శే. గౌ॥ హాఫిజ్ సాలిహ్ ముహమ్మద్ అలాహ్‌దీన్ గారు తరువాత సంస్థకు గొప్ప సేవలు చేయు అనుగ్రహము పొందిరి. సదర్ సదర్ అన్జుమన్ అహ్మదియ్య వంటి మహా గొప్ప పదవిని అధీష్టించి అల్లాహ్ ఆస్థానములో చేరిరి. అల్లాహ్ తఆలా వారిని కరుణించి, మహానులతో పాటు తన సన్నిహితమును ప్రసాదించుగాక!

జీవితమంతా జమాఅత్ సేవలు చేసిన తరువాత హజ్రత్ షేఖ్ యాకూబ్ అలీ ఇర్ఫాని రజియల్లాహు అన్‌హు 90 సం॥ల వయసులో 5 నవంబర్ 1957 తేదీన సికింద్రాబాద్‌లో మృతి చెంది, బహిష్తి మఖ్బరహ్ ఖాదియాన్‌లో సమాధి చేయబడిరి.

గౌ॥ శ్రోతలారా! నా ఉపన్యాసము చివరలో హజ్రత్ షేఖ్ యాకూబ్ అలీ ఇర్ఫాని రజియల్లాహు అన్‌హు మరణ వాంగ్మూలము నుండి ఒక పంక్తిని నేను ప్రవేశపెట్టుచున్నాను. ఇందులో అహ్మదియ్య ఖిలాఫత్ రక్షణ కొరకు అన్ని రకాల త్యాగములు సమర్పించాలని వారు తమ సంతానమునకు ఉపదేశము చేసిరి. వారిట్లు ఉపదేశించిరి.

"నేను నేడొక రహస్యమును చెప్పక యుండలేను. నా సంతానము దగ్గర ఉత్తరములు యున్నవి. వారికి తెలుసు. నేను ఎల్లప్పుడు వారికిట్లు ఆదేశించుంటిని. ఈ కిలాఫత్ చాలా గొప్ప ఖిలాఫత్. దీనికి తప్పక తీవ్రమైన వ్యతిరేకత ఎదురగును. ఖిలాఫత్‌తో ముడిపడి యుంటూ దానిని రక్షించుటయే మీ జీవితములలోని ఏకైక కర్తవ్యము. మీరు తమను తాము అంతము చేసుకొని దానిని రక్షించినా సర్వము మీదే అగును. మీ ప్రపంచములో ఖిలాఫత్ ఒక్కటే నిధి. అల్లాహ్ కృపానుసారము నేను జీవితమంతా ఖిలాఫత్ సేవకునిగా యున్నాను. ఖిలాఫతే అల్లాహ్ తఆలా మహిమల దర్పణమను వాస్తవమును నేను వివేకముతో గ్రహించినాను. అల్లాహ్ తఆలా అవతరణ దర్పణమైన వీరుడు మహ్మూద్ రూపంలో అవతరించెను. ఇప్పటి వరకు వారిని ఒక సాధారణ మానవునిగా భావించువారు తప్పిదములో యున్నారు. ముస్లిహ్ మౌవూద్‌నకు గల శుభవార్తలన్ని వారి ఉనికిలో పూర్తి అయినవి. ఈ గొప్ప సంస్థ అభివృద్ధి చెందును. అల్లాహ్ తఆలా వాగ్దానములు పూర్తి అగును. ఈ ఖిలాఫత్ నుండి దూరమున్న వ్యక్తి దురదృష్టవంతుడు. ఖిలాఫత్ త్రాడును గట్టిగా పట్టుకొనుటయే సకల అనుగ్రహములు, సర్వ శుభములకు కారణము. పరిచయస్తులకు, నా చిరంజీవులకు, పిల్లలకు నేను తెలుపనదేమనగా ఇది గొప్ప ఖిలాఫత్. దీనితో పాటు పెద్ద పెద్ద కష్టములు కూడ తప్పవు. దీని శుభములు, ఫలములను ఏ కన్ను చూడలేదు, ఏ చెవి వినలేదు, ఏ హృదయము ఊహించలేదు. అందుకే ఈ విలువైన నిధి కొరకు తమ సకల శక్తులను, ధైర్యములను, ప్రియమైన వస్తువులను త్యాగము చేయుము. మీరు మీ పెద్దలు, మిత్రులు, బంధువులు, సంతానము నుండి దూరమైనను, ధనమును విడిచిపెట్టినను, సర్వమును విడిచి దీనితో ముడిపడియున్నా, దీని రక్షణలో ఏ ప్రమాదమును లెక్క చేయనిచో కూడ మీరు సర్వమును పొందినట్లే. నేను నా కర్తవ్యమును పూర్తి చేసినాను. నేను అల్లాహ్ తఆలా దయానుసారము ఈ నిర్ణయముతో ఏకీభవించు చున్నాను".

(అల్ ఫజల్ 8 జూలై 1973 పుట 1)

గౌ॥ శ్రోతలారా! మొదటి కాలము, చివరి కాలమునకు చెందిన మహా గొప్ప అనుచరులు వీరు. వీరిలోని ప్రతి ఒక్కరు మనకు ఆదర్శమే. ప్రపంచ నాయకులు హజ్రత్ ముహమ్మద్ అరబి సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశము నా అనుచరులు నక్షత్రముల వలె యున్నారు. ఎవరిని మీరు అనుసరించినా సన్మార్గము పొందగలరను ప్రకారము వీరుండిరి. ఈ ఆకాశ నక్షత్రముల అడుగుజాడలలో నడిచే అనుగ్రహము అల్లాహ్ తఆలా మనందరికి కల్పించుగాక! ఆమీన్.

**ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

**దుఆ ఆశించువారు**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 4. Thursday, 07 MAR 2019 Issue No. 10

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

## అనుచరుల జీవిత చరిత్ర సంక్షిప్త రూపంలో

(గత సంచికత తరువాయి భాగం)

హ్రజత్ ఉమర్ రజియల్లాహు అన్‌హు హయాంలో వారిని బహ్‌రైన్‌నకు గవర్నవర్‌గా నియమించబడెను. ఇంకా హ్రజత్ ఉస్మాన్ రజియల్లాహు అన్‌హు ఖిలాఫత్ హయాంలో కూడ వారు అనేక యుద్ధములలో పాల్గొనిరి. హ్రజత్ ఉస్మాన్ రజియల్లాహు అన్‌హుపై తిరుగుబాటుదారులు దాడి చేసినప్పుడు హ్రజత్ ఉస్మాన్ రజియల్లాహు అన్‌హును రక్షించుటకు వచ్చిన అనుచరులలో హ్రజత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు కూడ యుండిరి. (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 2 పుట 345)

దాదాపు 78 సంIIల వయసులో బనూ ఉమయ్య కాలములో హిజ్రి 58వ సంIIలో వారు మృతి చెందిరి.

(2)

ఇప్పుడిక నేను నా అంశములోని రెండవ విషయము అనగా సయ్యిద్నా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులైన హ్రజత్ షేఖ్ యాకూబ్ అలీ ఇర్ఫాని రజియల్లాహు అన్‌హు జీవిత చరిత్ర సంఘటనలను ప్రస్తావింతును. అల్లాహ్ తఆలా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆరంభ అనుచరులలో చేర్చిన అదృష్టవంతులలో హ్రజత్ షేఖ్ యాకూబ్ అలీ ఇర్ఫాని రజియల్లాహు అన్‌హు కూడ గలరు. హ్రజత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్‌హు వలె వీరికి కూడ అనేక విద్యాపరమైన సేవలు చేయు అనుగ్రహము లభించినది. వారు క్రీ.శ. 1872లో జలంధర్ జిల్లాలోని జాడ్లాలో వారు జన్మించిరి. క్రీ.శ. 1957లో 90 సంIIల వయసులో వారు సికింద్రాబాద్‌లో పరమపదించిరి. ఇదే విధముగా 19 సంIIలు తమ ప్రియమైన సయ్యిద్నా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పవిత్ర సహవాసములో వారితో లబ్ది పొంది, వారి అనుసరణలో అనేక విద్యాపరమైన సేవలు చేయు అనుగ్రహము పొందిరి. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరణము తరువాత 48 సంIIలు అహ్మదియ్య ఖిలాఫత్ నీడన గొప్ప సేవలు చేయు అనుగ్రహము పొందిరి.

ఖాదియాన్ నుండి సంస్థ తరపున ఒక పత్రిక వెలువడవలెనని హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కోరేవారు. అందుకు క్రీ.శ. అక్టోబర్ 1897లో ఖాదియాన్ నుండి అనేక ఇబ్బందులు ఎదురైనను చరిత్రాత్మక పత్రిక "అల్‌హకమ్" ను జారీ చేసిరి. దీనిని హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన ఒక హస్తమని తెలిపిరి. హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు వెంట వేంబ్లే కాన్ఫరెన్స్‌లో పాల్గొనుటకు యూరప్‌లో పర్యటించే సత్కారము కూడ లభించినది. కనుక మస్జిద్ ఫజల్ లండన్ శంకుస్థాపన సందర్భమున కూడ వారక్కడ యుండిరి. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కుటుంబము ప్రత్యేకంగా హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ రజి. తో వారికి అమితమైన అభిమానము యుండెను. వారి కుమారుడు క్రీ.శే. షేఖ్ మహ్‌మూద్ అహ్మద్ ఇర్ఫాని గారి కథనము ప్రకారము వారు పదే పదే మరణ వాంగ్మూలము రూపంలో తమ సంతానమునకు ఇట్లు ఉపదేశించిరి. విభేదముల సమయమున మీరు హుజూర్ కుటుంబమును అనుసరించుము. ఎందుకనగా అల్లాహ్ తఆలా వారితో సాన్నిహిత్య వాగ్దానము చేసెను. అల్లాహ్ తఆలా ఇట్లు నుడివెను. إني معك ومع أهلك.

పత్రికా రంగముతో పాటు ఖుర్‌ఆన్ విశ్లేషణ, రచనలో కూడ హ్రజత్ షేఖ్ యాకూబ్ అలీ ఇర్ఫాని రజి. గారికి అమితాసక్తి యుండెను. వారు మొదటి నుండే అల్‌హకమ్ పత్రికలో హ్రజత్ మౌలానా నూరుద్దీన్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజి. ఖుర్‌ఆన్ విశ్లేషణ, సూచనలను తమ పత్రికలో వరుసగా ప్రచురించేవారు. రచనలతో పాటు దేశ వార్తల శీర్షికలో వారు వివిధ లిఖిత పూర్వక చర్చలను కొనసాగించేవారు. ఒక సారి నూర్ ఆఫ్షాం క్రైస్తవ పత్రిక ఒక లిఖిత పూర్వక చర్చను ప్రారంభించెను. తుదకు దానిని పాద్రి న్యూటన్ మూసివేసెను. ఇదే విధముగా కొందరు ఆర్యులతో కూడ వారు చర్చించిరి. వీరిలో లాల లభ్భురామ్ నయ్యర్, లాల ముర్లిధర్ ఆఫ్ లుధ్యానా యుండిరి.

వ్యతిరేకుల సమాధానము కొరకు ఖాదియాన్ నుండి ఒక పత్రికను ముద్రించాలని ఆరంభము నుండే హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆలోచించేవారు. కాని ఖాదియాన్ నుండి పత్రిక వెలువడుటకు ఆర్థిక ఇబ్బందులు యుండెను. ఖాదియాన్ నుండి ఒక పత్రిక వెలువడాలని ఒక విన్నపమును హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు వారు పంపిరి. ఇందుకు బదులుగా హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం స్వహస్తముతో వారికిట్లు వ్రాసిరి.

"పత్రిక అవసరమే. కాని మాకు ఈ విషయములో ఎలాంటి అనుభవము లేదు. కాని మన జమాఅత్ బీదల జమాఅత్. ఆర్థిక భారమును మోయలేదు. మీరు మీ అనుభవముతో జారీ చేయగిలిగినచో జారీ చేయగలరు."

హ్రజత్ ఇర్ఫాని రజి. ఇట్లు వ్రాసిరి.

"క్రీ.శ. 1897 డిసంబర్‌లో ఖాదియాన్ వార్షిక సభ వచ్చినప్పుడు ఇక్కడ ఒక ధార్మిక పాఠశాల జారీ చేయాలని ప్రతిపాదన వచ్చెను. ఇందుకు సేవ ఎవరు చేస్తారను ప్రశ్నకు బదులుగా నేను సేవ చేయుటకు సిద్ధమని తెలపినాను. ఈ విధముగా అల్లాహ్ తఆలా నన్ను అభిమాన ప్రాంతమునకు చేర్చెను".

హ్రజత్ ఇర్ఫాని గారు వేగంగా వ్రాయుటలో నైపుణ్యము కలగియుండిరి. హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సహవాస శుభముతో ఇందులో మరింత నిష్ణాతులైరి.

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పవిత్ర ఉపదేశములను అనుక్షణం వ్రాయుటయే వారి ప్రియమైన కార్యముగా మారెను. హుజూర్ మస్జిద్‌లో విజ్ఞాన సమావేశములో ఉపదేశించుచున్నను లేదా ఏదేని ఉపన్యాసము చేయుచున్నను లేదా విహారములో అనుచరులకు, ప్రచారము పొందుచున్న సభ్యులకు ప్రచారము చేయుచున్నను లేదా ప్రయాణములో ఏ విషయము చెప్పినను హుజూర్ అలైహిస్సలాం వాక్యములను యధావిధిగా వ్రాసి అల్‌హకమ్ పత్రికలో ప్రచురించి ప్రజల దాహము తీర్చుటకు ప్రయత్నించేవారు. హుజూర్ అలైహిస్సలాంనకు అందిన సువార్తవాణుల పవిత్ర పదములను కూడ వెంట వెంటనే ప్రపంచానికి అందించేవారు.

నేటికి వంద, 125 సంIIల క్రితం యున్న ఇబ్బందికర పరిస్థితులను మనమిప్పుడు అంచనా వేయలేము. ఎంతటి క్లిష్టమైన పరిస్థితులలో ఖాదియాన్ వంటి చిన్న నగరములో తగిన సౌకర్యములు లేకున్నను ఎంతో కష్టపడి వర్తమాన ఇమామ్ ఉపదేశములను అందించేవారు. (11వ పేజిలో)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz